మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు


ప్రజా మంటలు

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 54 వెల - రూ 5:00

తెలంగాణ జాతీయ దినపత్రిక

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada




# కారు షెడ్డుకు పోయింది.. మళ్లీ రాదు

## - బీజేపీని గెలిపిస్తే రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు..

- ఆర్ఆర్ టాక్స్ రుజువు చేస్తే ముక్కు నేలకు రాస్తా
- దమ్ముంటే నిరూపించు
- మోదీకీ సీఎం రేవంత్ రెడ్డి సవాల్
- పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యం
- ఉమ్మడి పాలనకన్నా కేసీఆర్ ద్రోహమే ఎక్కువ
- పాలమూరు ప్రాజెక్టులను పడావు పెట్టిన ఘనుడు
- దశాబ్దంపాటు అధికారంలో అభివృద్ధి శూన్యం
- ఏంపీగా ఎన్నుకుంటే ద్రోహం చేసి పోయాడు
- మోడీ అవినీతి పరులను పక్కన పెట్టుకుని నీతి వాక్యాలా
- డీకే అరుణ అవినీతి గురించి ప్రజలకు బాగా తెలుసు
- షాద్‌నగర్ ఎన్నికల ప్రచారసభలో రేవంత్ రెడ్డి విమర్శలు



రంగారెడ్డి(ప్రజా మంటలు):
పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు కేసీఆర్ ధన దాహానికి బలైందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 4వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సిద్ధమైందన్నారు. కొంత కాలంగా పెండింగ్‌లో కృష్ణా, వికారాబాద్ రైల్వే లైన్ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధిని అడ్డుకునేందుకు ఈ ప్రాంత నేతలు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇక్కడి నేతలు ఢిల్లీ సుల్తానులకు బానిసలై పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా, పాలమూరుకు రైలు రాకను అడ్డుకుంటున్నారని అన్నారు. పాలమూరు అభివృద్ధికి కృషి చేస్తుంటే కొందరు ఇంటి దొంగలే కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు

మిగతా 2లో..

# పెట్టుబడులకు కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి

- భాజపాకు రాష్ట్రాన్ని అప్పగించడానికి కుట్ర జరుగుతోంది
- మతాలు, భాషలు, వ్యక్తుల మధ్య భాజపా విషం చిమ్ముతోంది.
- పదేళ్లలో కేసీఆర్ వందేళ్ల విధ్వంసం చేశారు
- పెట్టుబడులకు కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతోంది
- ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలన్నీ అభివృద్ధి, సంక్షేమం చుట్టూ నడిచాయి - ప్రస్తుత ఎన్నికల్లో అవి పక్కకు పక్కకెళ్లాయి
- భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి సున్నా
- మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, (ప్రజా మంటలు):
రాజ్యాంగంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార విభజన స్పష్టంగా ఉందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.
ఇప్పటి వరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలన్నీ అభివృద్ధి, సంక్షేమం చుట్టూ నడిచాయని, ప్రస్తుత అవి పక్కకు వెళ్లాయని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ తాజ్ డెక్కన్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. రాజ్యాంగమే భగవద్గీత, ఖురాన్, బైబిల్ అని, బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా రాజ్యాంగ రచన జరిగిందని పేర్కొన్నారు.

మిగతా 2లో..

# దేశహితం కోసం బిజెపిని గెలిపించాలి

- పౌరస్మృతి, 370 వ్యతిరేకులు ఎగిరిపోవాల్సిందే - పటిష్ట భారత్ నిర్మాణమే మా లక్ష్యం
- గత పదేళ్లుగా అనేక రంగాల్లో విజయం సాధించాం- కాంగ్రెస్‌కు ఫారిన్ లెన్స్‌తో చూడడమే అలవాటు - తెలంగాణకు ఉజ్వల భవిష్యత్‌ను ఇస్తాం - కాంగ్రెస్‌వి విభజన రాజకీయాలు
- పదేళ్లుగా దోచుకున్న బిఆర్ఎస్ - కృష్ణా, తుంగభద్రలు పారుతున్నా నీటి కరువే
- పాలమూరు బిడ్డలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం దారుణం
- నారాయణపేట, ఎల్బీ స్టేడియం సభలో ప్రధాని మోడీ

హైదరాబాద్, (ప్రజా మంటలు):
నాలుగోవ విడత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం శుక్రవారం సాయంత్రం ముగిసింది. ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ.. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ ఇచ్చారు. ఇప్పటి వరకు ఒక లెక్క.. ఇప్పడొక లెక్క.. అన్నట్లు ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉద్రూతలు ఊగిస్తూ సాగింది. ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, జనం నుంచి అంతే స్థాయిలో రియాక్షన్ రావడంతో, ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది. తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడియంలో బీజేపీ నేతలు భారీ బహిరంగ సభ నిర్వహించారు. అయితే.. చివరి సభలో మోదీ, తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు. జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు, ఆర్టిక్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలోని 140 కోట్ల మంది కాషాయ పార్టీని గెలిపించాలని సంకల్పం తీసుకున్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. జూన్ 4 తర్వాత భారత విరోధులు పారిపోక తప్పదని హెచ్చరించారు. మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు. గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందని మోదీ అన్నారు. డిజిటల్ రంగంలో, స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అన్నారు. అయితే, దేశాన్ని లూటీ చేయడం, వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది కాంగ్రెస్ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు. తెలంగాణకు ఉజ్వల భవిష్యత్ ఇచ్చేందుకు భాజపా కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ

మిగతా 2లో..

# కేసీఆర్‌పై సీఎం రేవంత్ వ్యాఖ్యలు

## - వివరణ ఇవ్వాలని సీఈవో నోటీసులు

హైదరాబాద్, (ప్రజా మంటలు):
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివరణ కోరారు. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్‌కు సీఈవో వికాస్ రాజ్ నోటీసులు జారీ చేశారు. గులాబీ పార్టీ అధినేత కేసీఆర్?ను సీఎం రేవంత్ రెడ్డి దూషిస్తున్నారని, అసభ్య పదజాలం ఉపయోగిస్తున్నారని బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్న సీఎంపై చర్యలు తీసుకోవాలని కోరింది. గులాబీ పార్టీ ఫిర్యాదు ఆధారంగా వివరణ కోరిన సీఈవో వికాస్ రాజ్, 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఫిర్యాదును సీఈవో కార్యాలయం పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్‌కు పంపింది. ఫిర్యాదులోని అంశాలపై 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. నిర్ణీత గడువులోగా వివరణ రాకపోతే, ఏమీ చెప్పేది లేదని భావించి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనగా పరిగణించి చట్ట ప్రకారం తగిన నిర్ణయం తీసుకుంటామని సీఈవో వికాస్ రాజ్ స్పష్టం చేశారు.

# దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి ధ్యేయం

- రాజ్యాంగ రక్షణే కాంగ్రెస్ ప్రథమ కర్తవ్యం - ప్రభుత్వరంగ సంస్థలను మిత్రులకు కట్టబెట్టిన మోడీ
- మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలి - నల్లగొండ ప్రచార సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే విమర్శలు

నల్గొండ (ప్రజా మంటలు):
దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి లక్ష్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు, రాజ్యాంగాన్ని తీసివేసే బీజేపీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని తెలిపారు. దేశపు రాజ్యాంగాన్ని మార్చాలనుకోకపోతే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. నల్గొండ జిల్లా నకిరేకల్‌లో శుక్రవారం మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. పదేళ్లలో దేశంలోని సంపదని, ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ఆత్మీయ మిత్రులకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. మోదీ తెలంగాణ కోసం ఏం చేశారో చూపించాలని ప్రశ్నించారు. జవహర్ లాల్



నెహ్రూ కాలంలో స్థాపించిన పెద్ద సంస్థలను మోదీ తీసేశారని విరుచుకుపడ్డారు. ఎలక్టో బాండ్ పేరుతో చందాలు ఇచ్చిన వారికే మోదీ దందాలు ఇచ్చారని విమర్శించారు. తమకు అనుకూలంగా ఉండే వారిపై రూ.13వేల కోట్ల ట్యాక్స్ వేసి ఇబ్బంది

మిగతా 2లో..

## రేవంత్ సర్కార్‌కు ఢోకా లేదు

- ఐదేళ్ల పాలన పక్కా..
- సీఎంను టచ్ చేసే వారు ఎవ్వరూ లేరు
- మాకు టెంపోల్లో డబ్బులు తలిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు ?
- ప్రధాని స్థాయి వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు
- ఓటమి భయంతో మోదీ విమర్శలు
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే

హైదరాబాద్, (ప్రజా మంటలు):
తెలంగాణలో రేవంత్ సర్కార్ ఐదేళ్లు ఉంటుందని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. రేవంత్ సర్కార్‌ను ఎవరూ టచ్ చేయలేరని అన్నారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రేవంత్ సర్కార్ ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదని చెప్పారు.

మిగతా 2లో..

## కేజ్రీవాల్‌కు భారీ ఊరట..

- మధ్యంతర బెయిల్ ఇచ్చిన సుప్రీం
- జూన్ 1వరకు మంజూరు చేస్తూ ఆదేశాలు
- జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన
- ఇదే కేసులో కవితకు దక్కని బెయిల్ ఊరట
- కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు
- ఎన్నికల వేళ సుప్రీం తీర్పు ప్రయోజనకరం 3లో..
- కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌పై ఆప్‌నేత హర్షం

## రష్యా ఆరోపణలు అవాస్తవం


- భారత ఎన్నికల్లో మా ప్రమేయం ఉండదు
- ఖండించిన అమెరికా 3లో..

## ఎస్ఐబీ మాజీ చీఫ్‌కు అరెస్టుకు వారెంట్

- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం 3లో..

## షాద్‌నగర్‌లో నవనీత్ కౌర్‌పై కేసు


ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలపై నమోదు 8లో..




# రాజన్నకు మోదీ ఒక్కపైసా ఇవ్వలేదు

- చేనేత కార్మికులను ఆదుకోలేదు - తెలంగాణపై ప్రధానిది కపట ప్రేమ - సిరిసిల్ల బస్సు యాత్రలో కేసీఆర్

రాజన్న సిరిసిల్ల (ప్రజా మంటలు):
రాజన్న సిరిసిల్ల జిల్లా ఉండాలంటే కరీంనగర్ పార్లమెంటు పరిధిలో వినోద్‌కుమార్ గెలవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రేపు జిల్లా తీసేస్తా అంటే.. అడ్డం పడి కొట్లాడేటోడు.. యుద్ధం చేసేటోడు కావాలని తెలిపారు. మీరు నాకు బలమిస్తే.. సిరిసిల్ల జిల్లాను కాపాడే బాధ్యత నాది అని కేసీఆర్ పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లాను కాపాడుకునేందుకు ఎంతకైనా ఉద్యమం చేద్దామని స్పష్టంచేశారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్ర శుక్రవారం నాడు కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని సిరిసిల్ల పట్టణానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిరిసిల్ల పాత బస్టాండ్ దగ్గర కార్నర్ మీటింగ్‌లో కేసీఆర్ మాట్లాడుతూ.. సిరిసిల్ల జిల్లా కాపాడుకోవాలన్నా.. గోదావరి జలాలను కాపాడుకోవాలన్నా.. మన నేత



కార్మికుల బతుకులు బాగుండాలన్నా.. ఈ పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఒకనాడు చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. బాధపట్టలేక పార్టీ నుంచి 50 లక్షలు తెచ్చి ట్రస్ట్ ఏర్పాటు చేశానని కేసీఆర్ గుర్తు చేశారు. రాష్ట్రం వచ్చిన తర్వాత కేటీఆర్ ఆధ్వర్యంలో అనేక స్కీమ్‌లు పెట్టుకున్నామని తెలిపారు. ' సిరిసిల్లకు ఒక టెక్స్‌టైల్ పార్క్ కావాలంటే నరేంద్ర మోదీ ఇవ్వలేదు.. అయినా సరే రాష్ట్రం చేతిలో ఉన్నంతలో బతుకమ్మ చీరలు, రంజాన్ గిఫ్ట్‌లు, స్కూల్ యూనిఫాం కాంట్రాక్టులు ఇచ్చి కాపాడుకున్నాం.

మిగతా 3లో..

# ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ

ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి 3లో..



## మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం

కలసి పనిచేస్తూ గెలుపు దిశగా వెళుతున్నాం
పార్లమెంటరీ వ్యవస్థను ధ్వంసం చేసిన మోడీ
ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తోంది
ప్రధానిగా రాహుల్ ప్రమాణం చేస్తారు 3లో..
మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ ధీమా

మొదటి పేజీ తరువాయి

## పెట్టుబడులకు కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి

దేశ ప్రజల ఆలోచనలకు అనుగుణంగానే కాంగ్రెస్ విధివిధానాలను రూపొందించిందని చెప్పారు. “ భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అభివృద్ధి జరగలేదు. దిల్లీకి కూతవేటు దూరంలో ఉన్న యూపీకి పెట్టుబడులు రాలేదు. భాజపా తీసుకుంటున్న విధానాలే అందుకు కారణం. పెట్టుబడులకు కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతోంది. పదేళ్లలో కేసీఆర్ వందేళ్ల విధ్వంసం చేశారు. రాష్ట్రంలో భాజపా అడుగుపెడితే.. సమాజం రెండుగా చీలిపోతుంది. భావోద్వేగాలు రెచ్చగొట్టి ఎన్నికల్లో గెలవడమే మోదీ విధానం. కాంగ్రెస్ ఆస్తులు గుంజుకుంటుందని మోదీ విష ప్రచారం చేస్తున్నారు. అన్ని సంస్థలను భాజపా చెరబట్టింది. రాజ్యాంగాన్ని మారుస్తామని మోదీ అంటున్నారు. ప్రజలకు స్వేచ్ఛ అందించాలనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం. భాజపాకు రాష్ట్రాన్ని అప్పగించడానికి కుట్ర జరుగుతోంది. మతాలు, భాషలు, వ్యక్తుల మధ్య భాజపా విషం చిమ్ముతోంది. 2025 నాటికి రిజర్వేషన్ల రద్దు అనేది కూడా ఆర్ఎస్ఎస్ అజెండాలోనే ఉంది. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు ఈసీ కాకుండా కేంద్ర హోంశాఖ నాపై ఎందుకు చర్యలకు సిద్ధమైంది. ఇవాళ 300 మంది దిల్లీ పోలీసులను తెలంగాణలో కేంద్ర హోంశాఖ మోహరించింది. ఇవాళ మోదీ, అమిత్ షా నాపైనే ఎక్కువగా దృష్టి సారించారు. నేను లేవనెత్తిన అంశం వాస్తవమైనది అయినందునే నాపై దృష్టి పెట్టారు. రాహుల్ గాంధీ మీద ప్రధాని మోదీ అవినీతి ఆరోపణలు ఎలా చేస్తారు” అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఎన్డీఏ, ‘ఇండియా’ కూటమి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలన్నీ అభివృద్ధి, సంక్షేమం చుట్టూ నడిచాయని, ప్రస్తుత ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమం పక్కకెళ్లాయని పేర్కొన్నారు. రాజ్యాంగమే భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా రాజ్యాంగం రచన జరిగిందన్నారు. ఎన్డీఏ, ‘ఇండియా’ కూటమి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మీట్ ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలన్నీ అభివృద్ధి, సంక్షేమం చుట్టూ నడిచాయని, ప్రస్తుత ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమం పక్కకెళ్లాయని పేర్కొన్నారు. రాజ్యాంగమే భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా రాజ్యాంగం రచన జరిగిందన్నారు. ఎన్డీఏ, ‘ఇండియా’ కూటమి మధ్య ఎన్నికలు జరుగుతున్నాయని, సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి మీట్ ది ప్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ ఎన్నికలన్నీ అభివృద్ధి, సంక్షేమం చుట్టూ నడిచాయని, ప్రస్తుత ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమం పక్కకెళ్లాయని పేర్కొన్నారు. రాజ్యాంగమే భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పడేలా రాజ్యాంగం రచన జరిగిందన్నారు.

# కారు షెడ్డుకు పోయింది.. మళ్లీ రాదు



బొడ్డున కత్తి పెట్టుకుని తిరుగుతున్నారని అన్నారు. ప్రధాని మోదీ మనమీద దండయాత్ర చేస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మోదీ లక్ష్యం రాజ్యాంగం మార్చడం, రిజర్వేషన్లు రద్దు చేయడమే..బీజేపీకి ఓటువేస్తే ..రిజర్వేషన్లను రద్దు చేయాలని తీర్పు ఇచ్చినట్లే అన్నారు. బీజేపీ గెలిస్తే మతాల మధ్య చిచ్చు..మనుషుల మధ్య పంచాయతీ పెడ్తడు..బీజేపీ గెలిస్తే అభివృద్ధి ఎక్కడికక్కడ ఆగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉంది.. అంతర్జాతీయ పెట్టుబడులు వస్తున్నాయి..ఈ ప్రాంతానికి పరిశ్రమలు వస్తున్నాయి. మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది..బీజేపీకి ఓటేస్తే పొద్దున లేస్తే పంచాయతీలే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ అధికారంలో ఉంది.. అక్కడ ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు.బీజేపీ ఉద్దండ నేతలు ఉత్తర ప్రదేశ్ నుంచి ఉన్నారు. మరి ఎందుకు పెట్టుబడులు రావడం లేదని ప్రశ్నించారు. బీజేపీ పెట్టే పంచాయతీలు, ఆ పార్టీ చిమ్ముతున్న విషయంతో ఉత్తరప్రదేశ్ సర్వ నాశనం అయిందన్నారు. దేశరాజధానికి దగ్గరగా ఉన్న నోయిడాలో బీజేపీ పంచాయతీలతో అభివృద్ధి లేదన్నారు. అదే పక్కన గురుగ్రామ్ కు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు రేవంత్ రెడ్డి. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది.. 2004 నుంచి 2014 మధ్య కాలంలో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో హైదరాబాద్ కు ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు వచ్చింది.. ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. మెట్రో రైలు వచ్చింది.. కృష్ణా గోదావరి నీళ్లు వచ్చాయన్నారు. వేల కోట్ల పెట్టుబడులు, లక్షలాది మందికి ఉపాధి లభించిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది.. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది..ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీళ్లిస్తామన్నారు. ఇక్కడ వంశీచంద్‌ను గెలిపించాలన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా డీకే అరుణమ్మ ఉండి



కూడా ఈ జిల్లాకు ఏం తెచ్చారని, పదేళ్లుగా పాలమూరు జిల్లా ప్రాజెక్టుకు జాతీయ హోదా తెచ్చారా అని సీఎం ప్రశ్నించారు. కమలానికి ఈసారి ఓటు వేస్తే, రిజర్వేషన్ల రద్దుకు తీర్పు ఇచ్చినట్లేనని, మత విద్వేషాలను ప్రోత్సహించినట్లేనని సీఎం దుయ్యబట్టారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు సంస్థలు, పెట్టుబడులు రావటం ఎప్పుడైనా చూశామా అన్న ఆయన, నిత్యం మతకలహాల వల్ల యూపీకి ఎలాంటి పెట్టుబడులు రావటం లేదని తెలిపారు. బీజేపీ ప్రభావం లేని గుర్‌గ్రామ్‌కు ఎన్నో పరిశ్రమలు వచ్చాయని పేర్కొన్నారు.బీజేపీకి ఓటు వేస్తే 100 సంవత్సరాల వెనక్కు పోతామని సీఎం హెచ్చరించారు. కమలం పార్టీ రాజ్యాంగాన్ని మారుస్తామని అంటుందని, ఆ పార్టీని గెలిపించినట్లు అయితే ఉద్యోగ అవకాశాలు రావని విమర్శించారు. బంగ్లా రాజకీయాలను, బంగ్లా చీకటి ఒప్పందాలను అధికారంలోకి రానివ్వకూడదన్న రేవంత్?రెడ్డి, 70 సంవత్సరాల నుంచి ఎందరికో ఓటు వేశామని, ఈసారి మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మీ బిడ్డ వంశీచంద్‌ను గెలిపించాలని కోరారు.

## దేశాన్ని పరిరక్షించడమే ఇండియా కూటమి ధ్యేయం

పెట్టారని ధ్వజమెత్తారు. ఐటీఐఆర్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ మోదీ హామీలు ఇచ్చి ఎందుకు అమలు చేయలేదని నిలదీశారు. ఐదు రోజుల్లోనే పసుపు బోర్డు వేస్తామని చెప్పిన మోదీ వాగ్దానం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలు నెర వేర్చిందని పేర్కొన్నారు. 2024 ఆగస్టు 15 నాటికి రైతుల రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. నిజాం చక్కెర ఫ్యాక్టరీ తెరిచి చూపిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పాంచ్ న్యాయ్, 25 గ్యారెంటీలను అమలు చేస్తామని మాటిచ్చారు. కులగణన, జనగణన చేసి అందరికీ న్యాయం చేస్తామని ఉద్ఘాటించారు. కుల గణన చేశాక ఇంట్లో ఓ మహిళకి రూ.లక్ష నగదు జమ చేస్తామని తెలిపారు. ఈ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ మూత పడటం ఖాయమని హెచ్చరించారు. బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతిస్తే ఆ పార్టీకి ఒక్క సీటూ రాదని చెప్పుకొచ్చారు. మోదీ అబద్దపు మాటలతో ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీకి టెం పోలు, ఆటోల్లో డబ్బులు వస్తే మోదీ, అమిత్ షా ఏం చేస్తున్నారని ప్రశ్నిం చారు. ఆయనకు ధైర్యం ఉంటే అదానీ, అంబానీ మీద రైడ్స్ చేయించా లని సవాల్ విసిరారు. నల్లధనం తెస్తానన్న మోదీ ప్రజలకు ఇచ్చారా అని ప్రశ్నించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నా మోదీ ఇచ్చారా అని నిలదీశారు. ఈ సభలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



### రేవంత్ సర్కార్‌కు ఢోకా లేదు

దేశంలో తాము ఓట్లకోసం రాజకీయం చెయ్యబోమన్నారు. అంబానీ,ఆదానీలతో మోదీ దోస్తానా అందరికీ తెలుసు.. వాళ్ల ఫ్లైట్లలో ఎవరెవరు తిరిగారో ప్రజలకు తెలుసని అన్నారు. పబ్లిక్ సెక్టార్ లోని ఆస్తులను ఆదానీ, అంబానీలకు మోదీ కట్టబెట్టారని ఆరోపించారు. దేశంలోని సగం జనాభా ఆస్తులు వాళ్ల దగ్గరే ఉన్నాయని తెలిపారు. అంబానీ,అదానీ రాహుల్ కు డబ్బులు ఇస్తుంటే ఈడీ, సీబీఐ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. టెంపోల్లో డబ్బులు వస్తుంటే మీరేం ఏం చేస్తున్నారు.. దమ్ముంటే టెంపోలో డబ్బుపై విచారణకు ఆదేశించాలని ఖర్గే సవాల్ విసిరారు. తెలంగాణలో రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. మరో గ్యారంటీకి ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉందన్నారు. త్వరలోనే మరో గ్యారంటీ అమలు చేస్తామన్నారు. బీజేపీ హయాంలో రాష్ట్రానికి ఏం వచ్చాయి.. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ కు మోదీ ఒక్క పెద్ద ఇన్వెస్ట్ మెంట్ ను కూడా తీసుకురాలేకపోయారని ధ్వజమెత్తారు. పాకిస్తాన్ కంటే వంద రెట్లు భారత్ బలమైనదన్నారు మల్లికార్జున ఖర్గే. నేతల వ్యక్తిగత అభిప్రాయాలతో పార్టీలకు సంబంధం లేదన్నారు. హస్తం శాశ్వతం..కమలం వాడిపోతుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కు బీజేపీ భయపడుతోందన్నారు. ఓటమి భయంతోనే రాజకీయాల్లో మతాన్ని లాగుతున్నారని విమర్శించారు. మంగళసూత్రాలు తీసుకోవడం అనేది దేశంలో ఎక్కడా జరగదన్నారు. బీజేపీ జనాన్నిభయపెట్టే కుట్ర చేస్తుంది.. ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తుంది. ప్రధాని స్థాయి వ్యక్తి ఇలా చేయడం దారుణమన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్యారంటీలు అమలు చేస్తామని ఖర్గే చెప్పారు. మహాలక్ష్మి స్కీం కింద ప్రతి మహిళకు ఖాతాలో ఏడాదికి లక్ష వేస్తాం. కేంద్రంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలు అమలు చేస్తాం. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పిస్తాం. ఉపాధి హామీ కూలి రూ.400 లకు పెంచుతాం. ఎవరికి ఏం కావాలో ఇస్తాం. సివిల్ సర్వీసు ఆఫీసుల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీలు 27 శాతమే ఉన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే ఇబ్బంది లేదని.. ఐదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. ఓడిపోయామనే బాధలోనే ప్రభుత్వం పడిపోతుందని కొందరు అంటున్నారని.. ఈ ఐదేళ్లు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని... అద్భుతమైన పాలన కొనసాగిస్తుందన్నారు.

## అన్నా అంటే - నేనున్నా అంటా

### మళ్ళీ నన్ను ఆశీర్వదించి ఎం పి. గా పంపండి

### మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

(రామ కిష్టయ్య సంగన భట్ల)



ధర్మపురి మే 10 (ప్రజా మంటలు) : ఆపదలో, అవసరాలకు అన్నా అని ఎవరైనా పిలిస్తే నేనున్నా అంటూ ఎల్లపుడూ అందుబాటులో ఉండే తాను శాసన సభ ఎన్నికలలో ఓటమి పాలైనా, లక్ష్మీ నృసింహ స్వామి కృప వల్ల, మళ్ళీ ప్రజా సేవకే అంకితం అయ్యేందుకు లోకసభ ఎన్నికలలో పోటీ చేసే అవకాశం కేసిఆర్ కల్పించారని, ఈసారి ప్రజల మద్దతు కావాలని మాజీ మంత్రి, పెద్ద పెల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కోరారు. శుక్రవారం రాత్రి ధర్మపురి క్షేత్రంలో రోడ్ షో లో ఆయన మాట్లాడుతూ...తాను ధర్మపురి క్షేత్రానికి, నియోజక వర్గానికి కోట్లాది నిధులతో చేసిన అభివృద్ధిని ఏకరువు పెట్టారు. నాలుగుమార్లు తనను ఇక్కడి ప్రజలు ఆదరించడం వల్లే, తాను చీఫ్ విప్ గా, మంత్రిగా సేవ చేసే అవకాశం వచ్చిందన్నారు.

అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి ప్రజలకు అర్థం అయిందన్నారు. తాను డబ్బులు ఆస్తులు అంతస్తుల కోసం ఎప్పుడూ యోచించ లేదని, తన అధికారాన్ని ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసమే ఉపయోగించే ఆలోచన చేశా మన్నారు. తనను గెలిపిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల అవసరాల కోసం పోరాటాలు చేస్తామన్నారు. జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, ఉమ్మడి కరీంనగర్ డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి ఎంపీపీ చిట్టిబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, పెగడపెల్లి ప్యాక్స్ చైర్మన్ రమణా రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాజేశ్ కుమార్, మాజీ ఎంపీపీ భీమయ్య, మండల భారాస అద్యక్షులు శేఖర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# దేశహితం కోసం బిజెపిని గెలిపించాలి

పునరుద్ఘాటించారు. కాంగ్రెస్, భారాస, ఎంఐఎం వద్దని తెలంగాణ ప్రజలు నిర్ణయించు కున్నారని, భాజపాను గెలిపించుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో నగరంలో ఎన్నోచోట్ల బాంబు పేలుళ్లు జరిగాయి. వారి పాలనలో ఎక్కడికెళ్లాలన్నా భయపడాల్సి వచ్చేది. భారతీయుల పట్ల కాంగ్రెస్ నేతలు జాతి వివక్ష వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ రాకుమారుడి గురువు మనల్ని ఆఫ్రికన్లు అని మాట్లాడారు. దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర. శ్రీరామనవమి జరుపుకోవడం కూడా తప్పే అన్నట్లు మాట్లాడుతున్నారు. శ్రీరాముడిని పూజించడం దేశ ద్రోహమా? ’అహింసో పరమోధర్మో’ అనేది ఇండియా సిద్దాంతం. వసుధైక కుటుంబం, బుద్ధం శరణం గచ్ఛామి.. ప్రజాసేవే భగవాన్ సేవ. నరుడే..నారాయణుడు అన్నదే భారత్ సిద్ధాంతం. వేల సంవత్సరాల సంస్కృతి రక్షణ భారత్ అసలైన సిద్ధాంతం అన్నారు. గత ప్రభుత్వం హైదరాబాద్ ముక్తి దివస్‌ను నిర్వహించలేదు. భాజపా ప్రభుత్వం సెప్టెంబర్ 17ని అధికారికంగా నిర్వహించింది. మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడద నేది భాజపా సిద్ధాంతం. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు వచ్చినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్ మొదలైంది. కేంద్రం ఇచ్చిన నిధులను ఏటీఎంగా మార్చుకున్నారు. తాజాగా ఇక్కడ ఆర్ఆర్ఆర్ ట్యాక్స్ కూడా మొదలైంది. మూడో ఆర్ అంటే.. రజాకార్ ట్యాక్స్. తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని కాంగ్రెస్ అంటోంది. రాష్ట్రానికి 4 వందేభారత్ రైళ్లు ఇచ్చిందెవరు? తొలి ఎయిమ్స్ ఇచ్చిందెవరు? ఫెర్టిలైజర్స్ పరిశ్రమ ఇచ్చిందెవరు? పసుపు బోర్డు ఇచ్చిందెవరు? గిరిజన విశ్వవిద్యాలయం ఇచ్చిందెవరు?‘ అని మోదీ ప్రశ్నించారు. ఎప్పుడూ ఫారిన్ లెన్స్‌తో భారతదేశాన్ని చూసే కాంగ్రెస్‌కు భారతదేశం అనే ఆలోచన లేదన్నారు. ఏది ఏమైనప్పటికీ?భారతదేశం ఆలోచన ఏంటో ఒక్కటిగా వివరించారు ప్రధాని నరేంద్ర మోదీ. సత్యమేవ జయతే భారతదేశం ఆలోచన.. అహింస అత్యున్నత మతం. భారతదేశం ఆలోచన అంటే ఆచరః పర్మో ధర్మః. భారతదేశం ఆలోచన అంటే? అహింసో పరమ ధర్మం: ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఏకం సత్ విప్రా, బహుధా వదంతి ఐడియా ఆఫ్ ఇండియా అంటే వసుధైక కుటుంబం. భారతదేశం ఆలోచన అంటే సర్వ పంత్ సమానత్వం ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఆప్ దీపో భవ ఐడియా ఆఫ్ ఇండియా అంటే బుద్ధం శరణం గచ్ఛామి భారతదేశ ఆలోచన అంటే సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిద్ దుఃఖ్ భాగ్ భవేత్ భారతదేశం ఆలోచన? దాతృత్వ సాతాన్ విభూతే: భారతదేశం ఆలోచన: మానవ సేవయే.. మానవ సేవ భారతదేశం ఆలోచన అంటే ఈశ్వర్: సర్వభూతానన్ ఐడియా ఆఫ్ ఇండియా అంటే అన్ని వెలుగుల మధ్య సమానత్వం. భారతదేశం ఆలోచన? దేవుడు గొప్పవాడు భారతదేశం ఆలోచన.. మనిషిలో నారాయణుడు, జీవిలో శివుడు! భారతదేశం ఆలోచన ? దేవి సర్వభూతేషు మాత్రి లాంటి సంస్థ. ఐడియా ఆఫ్ ఇండియా?మా విద్విషవహై. ఐడియా ఆఫ్ ఇండియా? మిచ్చామి దుక్కడం. భారతదేశం ఆలోచన.. లక్ష్మణుడికి తన



బంగారు లంకపై ఆసక్తి ఉండేది. తల్లి జన్మస్థలం, స్వర్గం, స్వర్గం, పేదరికం, జనని జన్మ భూమిచ్చా.. స్వర్గాధపి, ధరియసి, అందుకే ఈ భూమి.. నాకు స్వర్గం కంటే ప్రియమైనది అంటూ రాముడు చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ..ప్రధాని మోదీ ఎమోషనల్ ప్రసంగం చేశారు.

**పదేళ్లుగా దోచుకున్న బిఆర్ఎస్**

పదేళ్లుగా తెలంగాణను బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని ప్రధాని మోదీ చెప్పారు. గడిచిన పదేళ్లలో తెలంగాణకు ఇచ్చిన లక్షల కోట్లు బీఆర్ఎస్ జేబులు నింపుకుందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేటలో నిర్వహించిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. ’నా పాలమూరు సోదర, సోదరీమణులకు హృదయ పూర్వక నమస్కారాలు. జోగులాంబ తల్లి పాదాలకు నమస్కరిస్తున్నా అంటూ తెలుగులో మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్నో కష్టాలకు ఓర్చి తనను ఆశీర్వదించేందుకు వచ్చిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తుందన్నారు. టుక్‌డే టుక్‌డే గ్యాంగ్ అంతా కలసి వస్తున్నారని ప్రధాని మోదీ ఇండియా కూటమిపై ఘాటు విమర్శలు చేశారు. వీరిని నమ్ముకుంటే దేశం ముక్కలయినా పట్టించుకోరని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే అభివృద్ధి, భద్రతకు గ్యారంటీ అన్నారు ప్రధాని మోదీ. నా గ్యారంటీలు అన్నీ గ్యారంటీగా అమలవుతాయన్నారు. మోదీ గ్యారంటీ అంటే అన్ని వర్గాల అభివృద్ధికి గ్యారంటీ అన్నారు. పదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.లక్షల కోట్లు ఇచ్చిందని, ఆ నిధులన్నీ అవినీతి ఏటీఎంలోకి వెళ్లాయని ప్రధాని మోదీ విమర్శించారు. గతంలో భారాస ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటున్నాయని ఆరోపించారు. భారాస సర్కారు.. కాళేశ్వరం పేరిట లూటీ చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా భారాస దారిలోనే వెళ్తోందని ని విమర్శించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని దుయ్యబట్టారు. తాను ఎవరి పేరూ చెప్పకపోయినప్పటికీ.. ఆర్ఆర్ ట్యాక్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని, దీనిని బట్టి ఆ ట్యాక్స్ ఎవరు వసూలు చేస్తున్నారో అర్థమవుతోందని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే.. దేశ అభివృద్ధికి గ్యారంటీ, విశ్వవేదికపై భారత గౌరవానికి గ్యారంటీ, ఇచ్చిన హామీలు నెరవేరతాయన్న గ్యారంటీ. మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని భారాస, కాంగ్రెస్ నేతలు తమ స్వార్థానికి వాడుకున్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఉంది. సాగునీటి ప్రాజెక్టుల కోసం వేల కోట్లు ఇచ్చినప్పటికీ ఈ రాష్ట్రం సద్వినియోగం చేసుకోలేదు. ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ రాకుమారుడు ఎన్నికలు రాగానే విద్వేష విషం చిమ్ముతున్నారు. ఆయన రాజగురువు మనల్ని రంగు ఆధారంగా విభజిస్తున్నారు. శరీర రంగును బట్టి దక్షిణ భారత్ వాళ్లు ఆఫ్రికన్లు అని మాట్లాడారు. కాంగ్రెస్‌కు హిందువులు, వారి పండుగలు అంటే ఇష్టం లేదు. హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేయాలని కాంగ్రెస్ చూస్తోంది. కులాలు, మతాల పేరిట దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోంది. మతపరమైన రిజర్వేషన్లను అంబేద్కర్ కూడా వ్యతిరేకించారు.

## సాధన ద్వారానే సకల సమస్యల పరిష్కారం

### - సద్గురు అనిల్ కుమార్ జ్యోషి స్వామీజీ

(రామ కిష్టయ్య సంగన భట్ల)

ధర్మపురి మే 10 (ప్రజా మంటలు) :

ప్రపంచంలో అనితర సాధ్యాలు ఏవీ ఉండవని, సాధనల ద్వారా సర్వ సమస్యలు పరిష్కారం కాగలవని హైదరాబాద్ శ్రీనిఖిల్ చేతనా కేంద్ర వ్యవస్థాపకులు, నిర్వాహకులు సద్గురు అనిల్ కుమార్ జ్యోషి స్వామీజీ ఉద్ఘాటించారు. సుప్రసిద్ధ ప్రాచీన ధర్మపురి పుణ్యక్షేత్రంలో శేషు శర్మ మార్గదర్శకత్వంలో, కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన 108మంది శిష్య బృందంతో శుక్ర వారం అక్షయ తృతీయ సందర్భంగా నిర్వహించిన లక్ష్మీ నరసింహ మూల మంత్ర జప హవన కార్యక్రమ నిర్వహణ సందర్భంగా అనిల్ కుమార్ జ్యోషి మాట్లాడుతూ, నారసింహ మూల మంత్ర జపాలు పూర్తి చేయడం జరిగిందని, దానికి ముగింపుగా ఏటా నిర్వహిస్తున్న క్రమంలో ధర్మపురి నారసింహ సన్నిధిలో దశాంశ పద్ధతిన మూలమంత్ర హవన కార్యక్రమం జరుపుతున్నా మన్నారు. ఉదయం దేవస్థానంలో కలశ, గణ పతి పూజతో ప్రారంభించి, మాతృక, స్వస్తి, పుణ్యాహవాచనం, సర్వతోభద్ర మండల పూజ, శ్రీ లక్ష్మీ నరసింహ స్థాపన, పూజాదికాలు, హెూమాదులు, సాయంత్రం పొన్నచెట్టు సేవాది కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మే 13నుండి బోధన్ లో నూతన నిర్మిత నిఖిల్గాం నందు నార సింహ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.

**లక్ష్మీ నరసింహ మూల మంత్ర హవనం**

శుక్ర వారం అక్షయ తృతీయ సందర్భాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ శ్రీనిఖిల్ చేతనా కేంద్ర వ్యవస్థాపకులు అనిల్ కుమార్ జ్యోషి స్వామీజీ ప్రత్యక్ష పర్యవేక్షణలో, లక్ష్మీ నారసింహ మూలమంత్ర హవన కార్యక్రమం నిర్వహించారు. రావులపెల్లి శేషు శర్మ ఆధ్వర్యంలో, దశాంశ పద్ధతిన మహామంత్ర జప హవనాది కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన స్వామీజీ శిష్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# రాజన్నకు మోదీ ఒక్కపైసా ఇవ్వలేదు

కనీసం నెలకు 15వేలు, 20వేలు జీతం వచ్చే పరిస్థితి తెచ్చుకున్నాం. కానీ ఈనాడు వచ్చిన ఈ సర్కార్ అన్నింటిని బంద్ పెడతుంది.' అని తెలిపారు. పాత బకాయిలు ఇవ్వడం లేదని.. కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదని చెప్పారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా రంజాన్ తోఫా అందలేదని చెబుతున్నారని అన్నారు. పేదలకు బట్టలు దొరుకుతాయని, చేనేత కార్మికులకు పని దొరుకుతుందని ఈ కార్యక్రమాన్ని పెట్టామని తెలిపారు. దాన్ని ఈ సర్కార్ ఎందుకు బంద్ పెట్టిందనేది ఆలోచించాలని సూచించారు. గుడ్డిగా ఓట్లు వేయడం కాదు.. ఎవరో చెబితే ఓట్లు వేయడం కాదు.. మన బతుకేంది.. మన ఆగమేందనేది ఆలోచన చేయాలని సూచించారు.రైతుబంధు ఇవ్వడానికే వెనుకాడిన ఈ ప్రభుత్వం ధాన్యం కూడా కొంటలేదని కేసీఆర్ అన్నారు. కల్లాల్లో ధాన్యం తడిసిపోతుందన్నారు. వడ్లు తడిసిపోతుంటే కొనే దిక్కులేదని చెప్పారు. అందుకే ఆవేశంతో కాకుండా ఆలోచించి పార్లమెంటులో మనతో కొట్లాడే వ్యక్తి వినోద్‌కుమార్‌కు ఓటేయాలని సూచించారు. వినోద్‌తో పాటు చాలామంది గెలవబోతున్నారని కేసీఆర్ తెలిపారు. ఎంపీ సీట్లలో మనదే మెజారిటీ అని ధీమా వ్యక్తం చేశారు. కరీంనగర్‌లో నెంబర్‌వన్ మెజారిటీ ఇచ్చి వినోద్‌కుమార్‌ను గెలిపించాలని అన్నారు.ఆనాడు తెలంగాణను కాంగ్రెస్ అవమానిస్తే ఎంపీ పదవికి రాజీనామా చేశానని.. అప్పుడు మీరే 2.5 లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఉద్యమ గౌరవాన్ని పెంచారని గుర్తు చేశారు. మళ్లీ ఈ కీలక సమయంలో ఈ కరీంనగర్ గడ్డ.. తెలంగాణ గౌరవాన్ని కాపాడాలని.. గులాబీ జెండా గౌరవాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. బ్రహ్మాండమైన మెజార్టీతో వినోద్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. సిరిసిల్ల జిల్లా ఉండాలంటే ఇక్కడ వినోద్‌కుమార్ గెలవాలని స్పష్టం చేశారు్ఁం.

# తరవాతే పథకాలకు నిధుల విడుదల


- ఈసీ ఉత్తర్వులపై ఒకరోజు స్టే
- హైకోర్టు ఆదేశాల మేరకు అధికారుల ఏర్పాట్లు

అమరావతి (ప్రజా మంటలు):
రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ), విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు లబ్ధిదారులకు జమచేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అంటే 13న ఎన్నికలు పూర్తయిన తరవాతనే పంపిణీ చేపట్టాలని సూచించింది. మరోవైపు ఈ నెల 13న ఓటింగ్ ముగిసేవరకు ఈ పథకాలకు సంబంధించిన నిధులను జమచేయవద్దంటూ ఈసీ ఈనెల 9న ఇచ్చిన ఉత్తర్వులను 10 వరకు తాత్కాలికంగా పక్కనపెట్టింది. నిధుల పంపిణీకి ఏవిధంగాను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయవద్దని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రవర్తన నియమావళిని అతిక్రమించేలా వేడుకలు నిర్వహించవద్దని.. నేతల జోక్యం లేకుండా చూడాలని తేల్చిచెప్పింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ గురువారం రాత్రి ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ప్రధాన వ్యాజ్యాలపై కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించారు. ఈ నెల 13న పోలింగ్ తేదీ ముగిసే వరకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల సొమ్ము రూ.14,165 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయకుండా నిలువరిస్తూ 9న ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని, అంతకు ముందు ఈసీ జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో పలువురు వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై గురువారం హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది.ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపించారు. పోలింగ్ ఈ నెల 13తో ముగుస్తుందని, ఆ తర్వాత రోజు రైతులకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను జమచేస్తే అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల పక్రియ (జూన్ 6) ముగిసే వరకు నిధులను జమచేయవద్దని గతంలో నిర్ణయం తీసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సమర్పించిన వివరాలను పరిశీలించాక పోలింగ్ ముగిసిన మరుసటి రోజు జమచేయవచ్చని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతీయకుండా, లబ్దిదారులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. సొమ్మును జమచేసే విషయంలో రెండుమూడు రోజులు వేచిచూస్తే వచ్చే నష్టమేమీ లేదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు జూన్ 6 వరకు ఉన్నప్పటికీ.. ఓటింగ్ అయిన మరుసటి రోజే సొమ్ము జమకు అనుమతి ఇచ్చామన్నారు. వివిధ పథకాల కింద లబ్దిదారులకు రూ. 14,165 కోట్ల పంపిణీకి రాష్ట్రప్రభుత్వం అనుమతి కోరిందన్నారు. ఎన్నికలకు ముందు అంత పెద్దమొత్తంలో సొమ్మును జమచేస్తే ఎన్నికల పక్రియపై ప్రభావం పడుతుందన్నారు. పథకాల సొమ్ము విడుదలకు కొందిమంది మాత్రమే హైకోర్టులో వ్యాజ్యాలు వేశారన్నారు. 13వ తేదీ లోపే నిధులను తమ ఖాతాల్లో జమచేయాలని కోరే హక్కు పిటిషనర్లకు లేదని వాదించారు. మరోవైపు ఈసీ నిర్ణయాన్ని సవాలు చేస్తూ రాష్ట్రప్రభుత్వం వ్యాజ్యం దాఖలు చేయలేదని, లబ్దిదారులు కొందరు మాత్రమే వ్యాజ్యాలు వేశారని గుర్తుచేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కొత్త పథకాలతోపాటు అమల్లో ఉన్న పథకాలకూ వర్తిస్తుందని వివరించారు. ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం పథకాల లబ్దిదారులకు ఏడాదికి ఒకసారి సొమ్ము జమచేస్తారని గుర్తుచేశారు. కరవు మండలాలు, బాధిత రైతులను ప్రభుత్వం ఆరునెలల కిందట గుర్తించిందని, ఇప్పటి వరకు సొమ్ము జమచేయకుండా పోలింగ్ తేదీకి రెండుమూడు రోజుల ముందు సొమ్ము జమచేస్తే ఎన్నికలను ప్రభావితం చేసినట్లవుతుందని తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థులకు ఎన్నికల్లో అనుచిత లబ్ది కలగకుండా అన్ని పార్టీలకూ సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు. పథకాలకు నిధులను విడుదల చేస్తున్నట్లు ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే ప్రభుత్వం ప్రకటించిందని, అయితే లబ్దిదారుల ఖాతాల్లో సొమ్ము జమచేసేందుకు ఇంత జాప్యం ఎందుకు జరిగిందో తెలియజేస్తూ ప్రభుత్వం సమర్పించిన వినతిలో పేర్కొన్న కారణాలు సహేతుకంగా లేవని ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ పేర్కొన్నారు. వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. నిబంధనలకు లోబడి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెట్టుబడి రాయితీ విషయంలో ఆరు నెలలు వేచి చూసిన వారు మరో మూడు, నాలుగు రోజులు వేచి చూడలేరా అని అంటూ ఒకటి, రెండు రోజుల్లో రూ.వేల కోట్లను జమచేస్తే ఎన్నికలపై అది ప్రభావం చూపుతుందన్నారు. వ్యాజ్యాలను కొట్టేయాలని కోరారు.

# కేజ్రీవాల్‌కు భారీ ఊరట..

- మధ్యంతర బెయిల్ ఇచ్చిన సుప్రీం
- జూన్ 1వరకు మంజూరు చేస్తూ ఆదేశాలు
- జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన
- ఇదే కేసులో కవితకు దక్కని బెయిల్ ఊరట
- కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు
- ఎన్నికల వేళ సుప్రీం తీర్పు ప్రయోజనకరం
- కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్‌పై ఆప్‌నేత హర్షం

న్యూఢిల్లీ, (ప్రజా మంటలు):
లోక్‌సభ ఎన్నికల వేళ దిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసు లో సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.ఎన్నికల ప్రచారం నేపథ్యంలో ఆయనకు జూన్ 1 వరకు బెయిల్ ఇస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం తెలిపింది. రూ.50వేల పూచీకత్తు, అంతే మొత్తానికి ఒకరి ష్యూరిటీపై ఈ బెయిలిచ్చింది.కేజ్రీవాల్‌కు జూన్ 5వ తేదీ వరకు (ఎన్నికల ఫలితాల మరుసటిరోజు) మధ్యంతర బెయిల్ ఇవ్వాలంటూ సీఎం తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ చేసిన అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. జూన్ 2న ఆయన లొంగిపోయి తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. ఈ సందర్భంగా కొన్ని షరతులు విధించింది. సీఎం కార్యాలయానికి గానీ.. దిల్లీ సచివాలయానికి గానీ వెళ్లొద్దని సూచించింది. మద్యం కేసులో తనపై వచ్చిన అభియోగాల గురించి కూడా మాట్లాడొద్దని స్పష్టం చేసింది. కేసుకు సంబంధించిన అధికారిక ఫైళ్లను చూడొద్దని, సాక్షులతో మాట్లాడొద్దని తెలిపింది. తీర్పు అనంతరం సీఎం తరఫు న్యాయవాదులు మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంపై కోర్టు ఎలాంటి ఆంక్షలు విధించలేదని తెలిపారు. నేటి సాయంత్రంలోగా కేజ్రీవాల్ జైలు నుంచి విడుదల కానున్నట్లు తెలుస్తోంది.మరోవైపు, కేజ్రీవాల్ అభ్యర్థనను ఈడీ వ్యతిరేకించగా కోర్టు అసహనం వ్యక్తంచేసింది. ఎన్నికల ప్రచారం కారణంతో ఆయనను విడుదల చేయడం సరికాదని దర్యాప్తు సంస్థ కోర్టుకు విన్నవించింది. దీనికి ధర్మాసనం స్పందిస్తూ.. "ఏడాదిన్నర నుంచి ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నారు. కానీ మార్చిలో ఆయనను అరెస్టు చేశారు. ఇప్పుడు ఈ 21 రోజులు ఆయనకు బెయిల్ మంజూరు చేసినంత మాత్రాన పెద్దగా తేడా ఏం ఉండదు" అని వ్యాఖ్యానించింది.మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు ఈ కేసులో విచారణకు రావాలంటూ దర్యాప్తు సంస్థ తొమ్మిదిసార్లు సమన్లు జారీ చేసింది. వాటికి స్పందించకపోవడంతో అదుపులోకి తీసుకుంది. ప్రస్తుతం ఆయన తిహాడ్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉంటున్నారు. ఇదిలాఉండగా.. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల కోసం మధ్యంతర బెయిల్ ఇవ్వాలని అభ్యర్థించారు.దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం.. "ఇది అసాధారణ పరిస్థితి. అరవింద్ కేజ్రీవాల్ ప్రజలు ఎన్నుకున్న ఓ ముఖ్యమంత్రి. తరచూ నేరాలు చేసే వ్యక్తి కాదు. లోక్‌సభ ఎన్నికలు ఐదేళ్లకోసారి వస్తాయి. పార్టీ అధినేతగా ఆయన ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది" అని వ్యాఖ్యానించింది. అయితే, ఒకవేళ మధ్యంతర బెయిల్‌పై విడుదలైతే సీఎంగా బాధ్యతలు నిర్వర్తించకూడదని తెలిపింది. ఫైళ్లపై ఎలాంటి సంతకాలు చేయొద్దని సూచించింది. అలా చేస్తే ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉంటుందని తెలిపింది. జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న కవిత బెయిల్ కోసం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు బెయిల్ పిటిషన్లను తిరస్కరించడంతో కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను ఇవాళ ఢిల్లీ హైకోర్టు విచారించగా ఈడీకి నోటీసులు జారీ చేసింది. సమగ్ర విచారణ కోసంమే 24 కు వాయిదా వేసింది. మార్చి 15 న అరెస్టయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు.



**ఎన్నికల వేళ సుప్రీం తీర్పు ప్రయోజనకరం**

మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో శుక్రవారం దిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.దీనిపై ఆప్ నేతలు స్పందించారు. "రాజ్యాంగాన్ని విశ్వసించే ప్రతిఒక్కరికీ సుప్రీంకోర్టు తీర్పు ఒక ఆశాకిరణం లాంటిది. మా పార్టీ, దిల్లీ ప్రజల తరఫున కృతజ్ఞతలు. ఇది కేజ్రీవాల్‌కు దక్కిన ఊరట మాత్రమే కాదు.. సత్యానికి దక్కిన విజయం కూడా. ఇది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి దక్కిన భారీ విజయం. ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో కోర్టు కీలక పాత్ర పోషించింది. అసాధారణ పరిస్థితుల్లో ఈ బెయిల్ మంజూరైంది" అని హర్షం వ్యక్తం చేశారు. ఒక గొప్ప ఉద్దేశం కోసం ఆయన బయటకు వస్తున్నారని వ్యాఖ్యానించారు.అలాగే పలువురు విపక్ష 'ఇండియా' కూటమి నేతలు కూడా ఈ బెయిల్‌పై స్పందించారు. "కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ లభించినందుకు చాలా సంతోషంగా ఉంది. ప్రస్తుత ఎన్నికల సమయంలో ఇదెంతో ఉపయోగకరంగా ఉంటుంది" అని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేడా మాట్లాడుతూ.." కేజ్రీవాల్‌కు బెయిల్ ఇస్తూ సుప్రీం ఇచ్చిన ఉత్తర్వులను మేం స్వాగతిస్తున్నాం. ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు కూడా తగిన న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నాం" అని అన్నారు. ఎన్నికల ప్రచారం నేపథ్యంలో దిల్లీ సీఎం జూన్ 1 వరకు బెయిల్ ఇస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించిన సంగతి తెలిసిందే.

# మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం


**కలసి పనిచేస్తూ గెలుపు దిశగా వెళుతున్నాం**

**పార్లమెంటరీ వ్యవస్థను ధ్వంసం చేసిన మోదీ**

**ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తోంది**

**ప్రధానిగా రాహుల్ ప్రమాణం చేస్తారు**

**మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ ధీమా**




హైదరాబాద్ (ప్రజా మంటలు):
క్రికెట్ టీమ్ లాగా మేము పటిష్ఠంగా ఉన్నామని ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునే సత్తా మాకుంది. మేం 11 మందిమి మంచి టీమ్‌గా పని చేస్తున్నాం. మా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. రేవంత్ సీఎంగా, భట్టి డిప్యూటీ సీఎంగా, మేం మంత్రులుగా కలిసి పనిచేస్తున్నాం. మేమంతా క్రికెట్ టీంలా పనిచేస్తున్నాం' అని మంత్రి ఉత్తమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి పార్లమెంట్‌లో ఎక్కువ మంది ఎంపీలను సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని.. బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరన్నారు. దేశాన్ని బనానా రిపబ్లిక్‌గా మార్చారన్నారు. మరొకసారి మోదీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా, నార్త్ కొరియా లాగా దేశం తయారవుతుందని వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ హయాంలో పార్లమెంటులో ఒక్కటైనా చర్చ జరిగిందా అని ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పార్లమెంట్ లో ఎక్కువ మంది ఎంపీలని సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని ఫైర్ అయ్యారు. .బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరని విమర్శించారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేస్ లు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారని మరొక సారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డేమక్రసి ఉండదని తెలిపారు. మోడీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదని తెలిపారు. దేశాన్ని ఎలా విభజించాలనీ బీజేపీ ఆలోచన చేస్తుందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదని బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుంది.కాళేశ్వరం విషయం లో జరిగిన తప్పులకు కేసీఆర్ జనాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ వాళ్ళు ఇప్పటికే చాలా ప్రభుత్వాలు కూల్చారు..కానీ తెలంగాణ లో బీజేపీ వాళ్ళ ఆటలు ఇక్కడ సాగవని అన్నారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేసులు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారని మండిపడ్డారు. మరోసారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డేమోక్రసీ ఉండదన్నారు. మోదీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. మోదీ ప్రభుత్వం ఎస్ఎస్‌పీకి చట్ట బద్దత కల్పిస్తామని చెప్పారని.. ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ స్కీం కింద ఒక్క ఇల్లు కూడా కట్టలేదన్నారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదని తెలిపారు. ప్రధాన మంత్రిగా మోదీ దిగజారి మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. బీజేపీకి తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదంటూ సంచలన కామెంట్స్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు వస్తాయని అన్నారు. బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుం దంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రభుత్వం ప్రైవేట్ దళారిలకు అమ్మిందని ఆరోపించారు. ఇరిగేషన్‌ను కేసీఆర్ సర్వ నాశనం చేశారన్నారు. కాళేశ్వరం విషయంలో జరిగిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## రష్యా ఆరోపణలు అవాస్తవం

**- భారత ఎన్నికల్లో మా ప్రమేయం ఉండదు**

**- ఖండించిన అమెరికా**

వాషింగ్టన్(ప్రజా మంటలు):
భారత అంతర్గత వ్యవహారాలు సహా సార్వత్రిక ఎన్నికల్లో జోక్యం చేసుకోవాలని అమెరికా ప్రయత్నిస్తోందని రష్యా ఆరోపించిన సంగతి తెలిసిందే.ఆ ఆరోపణలను అగ్రరాజ్యం తోసిపుచ్చింది. "ప్రపంచంలో ఇతర దేశాల ఎన్నికల్లో జోక్యం చేసుకోనట్టుగానే.. భారత్ విషయంలోనూ మా ప్రమేయం ఉండదు. అవి భారత ప్రజలు తీసుకోవాల్సిన నిర్ణయాలు" అని ఆ దేశ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ స్పష్టం చేశారు.మత స్వేచ్ఛ విషయంలో భారత్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని కొద్దిరోజుల క్రితం అంతర్జాతీయ మత స్వేచ్ఛపై అమెరికా కమిషన్ (యూఎస్‌సీఐఆర్ఎఫ్) నివేదిక ఇచ్చింది. దీన్ని భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ అంశంపైనే మీడియా అడిగిన ప్రశ్నకు భారత ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందంటూ రష్యా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి మారియా జఖరోవా ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియను క్లిష్టతరం చేయాలన్న ఉద్దేశంతో అక్కడి అంతర్గత రాజకీయ పరిస్థితులను అస్థిరపర్చాలని యత్నిస్తోందన్నారు.ఇదిలా ఉంటే.. యూఎస్‌సీఐఆర్ఎఫ్ నివేదిక వేళ భారత్‌కు అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి స్పందించారు. నిష్పక్షపాత ఎన్నికల విషయంలో ఇప్పటి మాదిరిగానే.. మరో 10 ఏళ్లు కూడా భారత్ శక్తిమంతమైన ప్రజాస్వామ్య దేశంగా ఉండనుందన్నారు. భారత ప్రజాస్వామ్యం గురించి వ్యక్తమవుతోన్న ఆందోళన లను తోసిపుచ్చారు. ఎన్నో విషయాల్లో అమెరికన్ల కంటే భారతీయులు మెరుగని వ్యాఖ్యానించారు. కాగా, ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిఖ్స్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర వెనక భారత వ్యక్తుల ప్రమేయం ఉందంటూ అమెరికా ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై భారత్ కమిటీ వేసి దర్యాప్తు చేస్తోంది. దీని గురించి గార్సెట్టి మాట్లాడుతూ.. పన్నూ కేసులో భారత్ చూపిస్తున్న జవాబుదారీ తీరుపై జో బైడెన్ ప్రభుత్వం సంతృప్తిగా ఉందన్నారు.

## ఎస్ఐబీ మాజీ చీఫ్‌కు అరెస్టుకు వారెంట్

**- ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం**

హైదరాబాద్ (ప్రజా మంటలు):
తెలంగాణలో సంచలనం సృష్టించిన 'ఫోన్ ట్యాపింగ్ కేసు'లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును అరెస్టు చేసేందుకు నాంపల్లి కోర్టు వారెంట్ జారీ చేసింది. సీఆర్‌పీసీ 73 సెక్షన్ కింద అరెస్టు వారెంట్ జారీ చేయాలని పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం అందుకు అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు నలుగురు పోలీసు అధికారులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. పోలీసు కస్టడీలో వారు చెప్పిన వివరాల ఆధారంగా ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా ఉన్న ప్రభాకర్‌రావు ఫోన్ ట్యాపింగ్‌లో కీలకంగా వ్యవహరించారని దర్యాప్తు బృందం గుర్తించింది. కేసు నమోదైన వెంటనే ఆయన విదేశాలకు వెళ్లిపోయారు. ఎక్కడ ఎయిర్ పోర్టులో దిగినా పట్టుకునేందుకు వీలుగా ఇప్పటికే పోలీసులు లుక్అవుట్ నోటీసులు జారీ చేశారు. రెడ్ కార్నర్ నోటీసు, ఇంటర్‌పోల్ అధికారులను దర్యాప్తు బృదం సంప్రదించాలంటే కోర్టు అనుమతించాల్సి ఉంటుంది. ఈనేపథ్యం లో సీఆర్పీసీ 73 ద్వారా పోలీసులు అరెస్టు వారెంట్ తీసుకున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ

**ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి**

రాయ్‌పూర్ (ప్రజా మంటలు):
ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. శుక్రవారం బీజాపుర్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు. గంగలూర్ పోలీస్‌స్టేషన్ పరిధి పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలోనే కూంబింగ్ చేపడుతున్న భద్రతా దళాలకు మావోయిస్టులు ఎదురుపడటం వల్ల కాల్పులు మొదలైనట్లు అధికారులు చెప్పారు. ఘటనా స్థలం నుంచి 12 మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ తెలిపారు. భద్రతా బలగాలు భారీ విజయాన్ని సాధించాయన్న ఆయన, ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న కూంబింగ్ దళాలు, సీనియర్ అధికారులను అభినందించారు. ఆపరేషన్ ముగిసిందని, సైనికులంతా సురక్షితంగానే ఉన్నారని సీఎం తెలిపారు. గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పిడియా అడవిలో మావోయిస్టులు ఉన్నట్లు భద్రతా బలగాలకు సమాచారం అందింది. దీంతో దంతెవాడ, బీజాపుర్ జిల్లాలోని సీఆర్‌పీఎఫ్, డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్ సంయుక్తంగా ఆపరేషన్‌ను చేపట్టాయి. సుమారు 900 మందికిపైగా సైనికులు, మావోయిస్టులను చుట్టుముట్టినట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో మావోయిస్టు అగ్రనేతలు లింగా, పాపారావు కూడా ఉన్నట్లు భావిస్తున్నారు. ఇటీవల ఏప్రిల్ 30న నారాయణ్‌పుర్, కాంకేర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో 10 మంది మరణించారు. ఇలా ఇప్పటి వరకు బస్తర్ ప్రాంతంలో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో 103 మంది నక్సలైట్లు మరణించారు.ఇటీవల కాంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఇక్కడ కాల్పుల్లో 29 మంది మరణించారు. వీరిలో ఉత్తర బస్తర్ డివిజన్ కమిటీకి చెందిన అగ్ర నాయకులు ఉన్నారు. కాంకేర్‌లోని చోటేబైథియా పీఎస్ పరిధి కల్పర్ అడవిలో జరిగిన ఎదురుకాల్పుల్లో బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు జవాన్లకు గాయాలు అయ్యాయి. ఘటనాస్థలంలో ఏకే 47, మూడు ఇన్సాస్ రైఫిల్స్ సహా మొత్తం పదికిపైగా అధునాతన తుపాకులను స్వాధీనం చేసుకున్నారు.

## వలపు వల

**- పాక్‌లోని ఓ యువతి కోసం సైనిక సమాచారం లీక్ చేసిన భారత ఇంజినీర్**

న్యూఢిల్లీ (ప్రజా మంటలు)::ఓ ప్రముఖ ఐటీ సంస్థలో పని చేస్తున్న అమ్మాయి తనను ప్రేమిస్తుందనుకొన్న ఓ ఇంజినీర్ రక్షణశాఖ రహస్యాలను ఆమెకు చేరవేశాడు. చివరికి సీఐడీ అధికారులకు చిక్కి జైలు పాలయ్యాడు.నిందితుడు ప్రవీణ్ మిశ్రా భారత దళాలకు క్షిపణి, డ్రోన్ విడిభాగాలను సరఫరా చేసే ఓ సంస్థలో పని చేశాడు. అతడికి ఫేస్‌బుక్‌లో సోనాల్ గర్గ్ అనే మహిళ పరిచయమైంది. తను చండీఘడ్‌లోని ఐబీఎం కార్యాలయంలో పనిచేస్తున్నట్లు చెప్పుకొంది. వాస్తవానికి ఆమె పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ ఆపరేటీవ్.సోనల్ భారత్‌కు చెందిన ఫోన్ నెంబర్‌ను పొంది మిశ్రాతో ఛాటింగ్‌కు వాడేది. దీంతో ఆమె కోసం సైన్యం, రక్షణ సంస్థలకు చెందిన కీలక సమాచారాన్ని మిశ్రా సేకరించాడు. ఈక్రమంలో అంకాలేశ్వర్‌లోని ఓ కంపెనీకి చెందిన సున్నితమైన సమాచారం సేకరించాడు. ఆ కంపెనీ కంప్యూటర్లలో మాల్‌వేర్‌ను చొప్పించేందుకు కూడా ప్రయత్నించాడు. అతడి కదలికలను ఉదంపూర్‌లోని మిలటరీ ఇంటెలిజెన్స్ విభాగం గుర్తించింది. తక్షణమే గుజరాత్ అధికారులను అప్రమత్తం చేసింది. మొత్తంమీద అతడిని గుజరాత్ సీఐడీ అధికారులు భరూచ్ జిల్లాలో అరెస్టు చేశారు.విచారణ సమయంలో అతడి ఫోన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. అందులో భారీఎత్తున రక్షణ సమాచారం ఉన్నట్లు గుర్తించారు. ఇప్పటికే అతడు పాక్‌కు కొంత పంపించినట్లు అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా డ్రోన్ల తయారీ ఇన్ఫర్మేషన్ వీటిల్లో ఉన్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే భారత్‌లోని రక్షణరంగ సంస్థల్లో ఉద్యోగస్థులను లక్ష్యంగా చేసుకొని పాక్ ఐఎస్ఏ వలపు వల విసురుతున్న విషయం తెలిసిందే.

## మంచి బహుమతి



ఒక ఊరిలో ఇద్దరు స్నేహితులు ఉండేవారు .వారి పేరు రాము, సోము .ఒకరోజు రాముడి పుట్టినరోజు పండగ వచ్చింది. రాము వారి స్నేహితులందరినీ తన పుట్టినరోజు పండగకి పిలిచాడు .స్నేహితులందరు రక రకాల బహుమతులు తీసుకువచ్చారు. సోము మాత్రం ఒక మొక్కను తీసుకువెళ్లాడు.

స్నేహితులందరు సోము తెచ్చిన మొక్కను చూసి నవ్వుకున్నారు .
" ఛి,మేమంతా చాలా విలువైన బహుమతులు తెచ్చాము .నువ్వు మాత్రం ఈ మొక్కను తీసుకు వచ్చావు "అని హేళన చేశారు .
కాని రాము అమ్మ " మొక్క అయితే ఏమవుతుంది ? అది కూడా ఒక బహుమతి కదా ! "అని అన్నది .
తర్వాత రాము అమ్మ ఆ మొక్కను తీసుకొని వెళ్లి ఇంటి ముందు నాటింది .ఒకరోజు రాముతో అమ్మ వెళ్లి ఆ మొక్కకి నీరు పోసి రమ్మన్నది .

రాము" నేను పోయను .నా స్నేహితులందరూ విలువైన బహుమతులు తెచ్చారు కానీ సోము మాత్రం ఈ పిచ్చి మొక్కను తీసుకువచ్చాడు " అని అన్నాడు
అప్పుడు అమ్మ

"పిచ్చి మొక్క అని అలా అనవద్దు .ఆ మొక్కే నీకు తినడానికి పండ్లను ఇస్తుంది ఆడుకోవడానికి నీడను ఇస్తుంది .మంచి గాలిని ఇస్తుంది. చెట్ల ఆకులను ఉపయోగించుకుంటాము. అంతేకాక అది ఎండిన తర్వాత కూడా దాని కర్రలతో రకరకాల వస్తువులను తయారు చేసుకుంటాము .ఇన్ని రకాల ప్రయోజనాలు ఉన్నాయి నువ్వు దానిని పిచ్చి మొక్క అంటావా ,తప్పు అలా అనవద్దు "అని అంది.
" అమ్మ నన్ను క్షమించు .నేను చెట్టులోని గొప్పతనం అర్థం చేసుకోలేదు "అన్నాడు రాము .
ఆ రోజు నుండి అతని అమ్మ చెప్పకపోయినా మొక్కకు నీరు పోసేవాడు .రామును చూసి అతని అమ్మ చాలా సంతోష పడింది.

**నీతి: మొక్కలను పెంచుదాం.పర్యావరణాన్ని కాపాడుదాము.**


-హర్ష వర్ధన్
ఆరవ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
జక్కాపూర్, సిద్దిపేట జిల్లా




## మోసపోకు!!

ఓట్ల పండగ
మళ్ళీ మొదలైంది
బిడ్డ జర భద్రం!!
ఎక్కడ లేని హామీలను చూపుతూ
లేని పోని ప్రలోభాలకు
గురి చేస్తూ...
పట్ట పగలే చుక్కలు చూపుతూ...
తాయిలాల మాయల
వలవేసుకు వస్తారు
ఆ వలలో చిక్కుకుని
నలిగిపో మాకు బిడ్డ
జర భద్రం!!
ఏదైన వస్తువు కొనే ముందు
అనేక సార్లు ఆలోచించే మనం
ఐదేళ్ళు పాలించే పాలకుల
ఎంపిక కోసం ఐదు నిమిషాలు
వెచ్చించలేమా?
ఆలోచించు
ఐదు వందల నోట్లకో
బిర్యానీ మూటకో
నువ్వు లొంగిపోతే...
ఆ క్షణమే
నీలోని ప్రశ్నించే గుణం చచ్చిపోయి నట్టు
ఆ క్షణమే
రాష్ట్ర నాశనానికి బీజం పడినట్టు
కనుకజి
ఓటరు మహాసేయ
అమూల్యమైన నీ ఓటు
అభివృద్ధికి
భావితరాల భవిష్యత్తు కి పునాది మెట్టు!!
ఆలోచించి ఓటు వేయ్ !
అభివృద్ధికి బాట కావోయ్ !!

- ఏడుకొండలు కళ్ళేపల్లి,
మచిలీపట్నం,
9490832338




# అధికార పార్టీ జేబుసంస్థగా ఎన్నికల కమిషన్ !


రాజకీయ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా..లేనప్పుడు మరోలా మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌ను జేబు సంస్థగా మార్చుకుంటున్న తీరుతో ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతోంది. ప్రస్తుతం మనదేశంలో ఎన్నికల వ్యవస్థ మేడిపండు చందంలా తయారయ్యింది. ఎన్నికల నిర్వహణ అన్నది ఓ ఫార్సులా తయారయ్యింది. డబ్బులు విచ్చలవిడిగా వెదజల్లుతూ ఎన్నికల్లో గెలవ గలుగుతున్నారు. సామాన్యులు, మేధావులు, సమాజంలో పేరు ప్రతిష్టలు ఉన్న వారు ప్రజా ప్రతి నిధులుగా గెలవడం సాధ్యం కావడంలేదు. రౌడీలు, గూండాలు, హంతకులు డబ్బులు వెదజల్లుతూ.. ఓట్లను కొనుగోలు చేస్తూ గెలుస్తున్నారు. దీంతో నిరంకుశ ప్రభుత్వం ఏర్పడి.. ఈసంస్థ స్వేచ్ఛను,సమగ్రతను దెబ్బతీస్తున్నా యి. ఎన్నికల కమిషన్ అనేది మన ప్రజాస్వామ్యానికి మూలస్తంభం లాంటి. అది పకడ్బందీగా ఎన్నికలను నిర్వహిస్తూ ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా ఉండాలి. అది నిర్వీర్యం అయితే అధికారంలో ఉన్న పార్టీలు స్వారీ చేస్తాయి. ఎన్నికల సంఘం ఎంత నిజాయితీగా, నిర్భీతిగా, నిరంకుశంగా పనిచేస్తే మన వ్యవస్థ అంత పటిష్ఠంగా ఉండగలుగు తుంది. ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైందని రెండేళ్ల క్రితమే సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు మనం గమనించవచ్చు. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా వుండాలి. ఇప్పుడు కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే వుంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదన్న నిబంధన కూడా ఉండాలి. గతంలో శేషన్ ఒక్కడే ఒంటిచేత్తో ఎన్నికల సంఘాన్ని నడిపారు. ఎన్నికల వ్యవస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఉన్న చట్టాలతోనే ఆయన నిజాయితీతో ముందుకు సాగారు. దీంతో ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా సాగింది. ఆయన తరవాత అలాంటి ప్రయత్నాలు ఎక్కడా జరగడం లేదు. అంతెందుకు ఇప్పటికీ పటిష్టమైన ఓటరు కార్డు విధానం లేదు. పాన్ కార్డు, ఆధార్ కార్డు పటిష్టంగా ఉన్నప్పుడు ఓటరు కార్డు ఎందుకు ఉండకూడదన్న ఆలోచన ఇసి చేయడం లేదు. ఇటీవల కాలంలో భారత ఎన్నికల కమిషన్ తీసుకున్న కొన్ని చర్యలు, అనుసరించిన వైఖరులు...వివాదాస్పదం అయ్యాయి. స్వేచ్ఛగా,సక్రమంగా ఎన్నికలు నిర్వహించే పర్యవేక్షణ కొరవడింది. నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదు. గత కొన్నేళ్ళుగా, ముఖ్యంగా మోడీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణం గానే ఎన్నికల సంఘం వ్యవహరించడం కనిపిస్తోందన్న విమర్శలు బలపడ్డాయి. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తాజాగా చేసిన వ్యాఖ్యలను అనుసరించి ఎన్నికల సంఘాన్ని మరింత బలోపేతం చేయాలి. స్వతంత్రంగా నడిచే సంస్థలా చేయాలి. ఎవరు కూడా వేలు పెట్టరాకుండా చేయాలి. తప్పుచేస్తే ప్రధాన మంత్రిపై సైతం చర్యలు తీసుకునేంత సత్తా ఉన్న ప్రధాన ఎన్నికల కమిషనర్ దేశానికి అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తుల ఎంపిక అవసరమని కూడా పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ల నియామకానికి ప్రస్తుతం నడుస్తున్న వ్యవస్థ సరికాదని, కొలీజియం లాంటి వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ అజరు రస్తోగి, జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ హృషికేశ్ రారు, జస్టిస్ సిటి రవికుమార్‌లతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారించింది. ఎన్నికల సంఘం విధుల పైనా ధర్మాసనం లోతుగానే చర్చించింది. ప్రధానికి వ్యతిరేకంగా ఆరోపణలు వచ్చాయనుకుందాం. సిఇసి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. సిఇసి బలహీనంగా ఉంటే ఎలాంటి చర్యలు తీసుకోలేరు కదా అని ధర్మాసనం పేర్కొంది. సిఇసి ఉన్నత స్థానం రాజకీయ ప్రభావానికి లోనుకాకుండా ఉండాలని కూడా అభిప్రాయపడింది. అంటే స్వతంత్రంగా ఉండాలి. కానీ అలా జరగడం లేదు. సుప్రీం సిజెఐ సభ్యుడిగా ఉండాలన్న సూచనను కేంద్రం పక్కన పెట్టింది. అందువల్ల ఇది పూర్తిగా వ్యవస్థ విచ్ఛిన్నం కిందకే వస్తుందని కూడా గమనించ వచ్చు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా.. ఆ అధికారాన్ని శాశ్వతంగా నిలబెట్టు కోవాలనుకుంటోంది. పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ప్రభుత్వం కూడా అన్ని విషయాల్లో తమకు 'యస్' అంటూ తలూపే వ్యక్తినే సిఇసిగా నియమిస్తోంది. అందువల్ల అది స్వతంత్ర సంస్థ ఎలా అవుతుందని గుర్తించాలి. కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి నియామకం కోసం సమ్మిళిత పక్రియ అవసరం. ఈ నియామకం కోసం ఏర్పాటు చేసే కమిటీలో సిజెఐను కూడా సభ్యుడిగా చేర్చాలని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడినా మోడీ ప్రబుత్వం తిరస్కరించింది. తాజాగా జరుగుతున్న ఎన్నికల్లో అనేకచోట్ల నుంచి పుంఖానుపుంఖాలుగా ఫిర్యాదులు వస్తున్నాయి. అయినా చర్యలు మాత్రం కొంతమేరకే తీసుకుంటున్నారు. అందుకే ఎన్నికల కమిషన్‌లో సంస్కరణలు తీసుకు రావాల్సిన సమయం ఆసన్నమైంది. ముందుగా, ఎన్నికల కమిషనర్ల ఎంపిక ఒక కమిటీ ద్వారా జరగాలి. ఆ కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత సభ్యులుగా వుండాలి. ఇప్పుడు ఇ.సి కమిషనర్ల ఎంపిక పూర్తిగా ప్రభుత్వం చేతుల్లోనే వుంటోంది. ఇక రెండోది, పదవీ విరమణ చేసిన తర్వాత, కమిషనర్ ఎలాంటి అధికారిక పదవిని చేపట్టరాదు. పార్లమెంటుకు లేదా అసెంబ్లీకి సభ్యులుగా వీరిని రాజకీయ పార్టీలు నామినేట్ చేయరాదు. ఇలా కఠిన నిబంధనలతో జవాబుదారీగా ఉండే విధంగా కమిషనర్లను ఎంపిక చేయాల్సి ఉంది. అవినీతిమయంగా ఎన్నికల ప్రక్రియ సాగుతున్న వేళ సంస్కర ణలు అవసరమే.

# బహుముఖ ప్రజ్ఞాశాలి సామల సదాశివ

## మే 11... సామల సదాశివ జయంతి



**రామ కిష్టయ్య సంగన భట్ల..**
**9440595494**



ఎక్కడో దూరంగా సభ్య సమాజానికి బహు దూరంగా, విద్యాగందం అంతగా సోకని, అభివృద్ధి అంటే తెలియని మారుమూల ప్రాంతంలో పురుడు పోసుకుని, స్వయం కృషితో, తెలంగాణ కవుల్లో కాళోజీ తర్వాత అంతటి గుర్తింపు తెచ్చుకున్న అసమాన ప్రతిభ గల సాహితీవేత్త సామల సదాశివ. సాహిత్యంలోనే కాక సంగీతం, చిత్రలేఖనంలో కూడా అపారమైన ప్రతిభను, బహు భాషల్లో ప్రావీణ్యం కలిగిన ప్రతిభాశాలి. ఉర్దూ, పార్శీ, మరాఠీ, హింది సాహిత్యాన్ని తెలుగులోకి అనువదించారు. తెలుగు తీయదనాన్ని ఉర్దూ వారికి, ఉర్దూ నుడికారపు మాధుర్యాన్ని తెలుగువారికి రుచి చూపించిన గొప్ప అనువాదకుడు. సదాశివ రాసిన విమర్శనా వ్యాసాలు పలు తెలుగు, ఉర్దూ పత్రికల్లో పుంఖాను పుంఖాలుగా ప్రచురితం అయ్యాయి. హైదరాబాద్, వరంగల్, కొత్తగూడెం, ఆదిలాబాద్ ఆకాశవాణి కేంద్రాల ద్వారా ఎన్నో ప్రసంగాలు ప్రసార మైనాయి.

ఏడవ తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలో గిరిజన వీరుడు కొమురంభీం పాఠాన్ని రాసి తెలుగువారికి భీంను పరిచయం చేశారు. "కొమురం భీము" సినిమా నిర్మించిన అల్లాని శ్రీధర్... "సదాశివ గారికి కృతజ్ఞతలతో".. అని రాసి తమ అభిమానాన్ని చాటు కున్నారు. సామల సదాశివ (మే 11, 1928 - ఆగష్టు 7, 2012) కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత. తెలంగాణకు చెందిన తెలుగు, ఉర్దూ రచయిత, హిందుస్తానీ సంగీత పండితుడు. హిందుస్తానీ సంగీతాన్ని తొలిసారిగా తెలుగు పాఠక లోకానికి పరిచయం చేసిన తొలి తెలుగు రచయిత.

సామల సదాశివ దహెగాం మండలంలో తెనుగుపల్లెలో 1928, మే 11న జన్మించారు. ఆయన తల్లిదండ్రులు సామన నాగయ్య పంతులు, చిన్నమ్మలు. ఎంఏ, బీఎడ్, డీ లిట్ చదివారు. సదాశివ ఉపాధ్యాయునిగా తొలుత కాగజ్ నగర్లోలోవిధులు నిర్వర్తించారు . ఆయన శిష్యులు ఈనాటికీ మాస్టారు అని గౌరవంగా చెప్పుకుంటారు. డైట్ కళాశాల, ఆదిలాబాద్ ప్రిన్సిపాల్‌గా పని చేసి ఉద్యోగ విరమణ చేశారు.సంస్కృత పండితులు కప్ప గంతుల లక్ష్మణ శాస్త్రి గారి వద్ద వ్యాకరణాంశాలు నేర్చుకొని గొప్ప పండితునిగా వాసి కెక్కారు.

వేలూరి శివరామశాస్త్రి, కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, దీపాల పిచ్చయ్యశాస్త్రి, విశ్వనాథ సత్యనారాయణ, డాక్టర్ సి.నారాయణ రెడ్డి, డాక్టర్ దాశరథి. డాక్టర్ గోపి వంటి పండితులతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉండేవి. దివంగత ప్రొఫెసర్ జయశంకర్ సదాశివను గురువుగా గౌరవించేవారు. సదాశివ ఎప్పుడు వరంగల్ వెళ్లినా, జయశంకర్ ఇంట్లోనే అతిథిగా ఉండేవారని మాస్టారు యాది పుస్తకంలో పేర్కొన్నారు.

తెలుగు, సంస్కృతం, హిందీ, ఇంగ్లీష్, ఉర్దూ, ఫారసి, మరాఠీ భాషలలో ఆయన పాండి త్యాన్ని సాగించారు. ఉర్దూ, ఫారసీ, హిందీ, మరాఠీ భాషలకు చెందిన ప్రసిద్ధ కవుల, రచయితల సాహిత్యాన్ని ఆయన అనువదించారు. మూడు వందల వ్యాసాలు ఉర్దూలోనూ, 450 వ్యాసాలు తెలుగులోనూ రాసి ప్రముఖ దిన, వార, పక్ష, మాస పత్రికలలో ప్రచురించబడ్డాయి. హైదరాబాద్, వరంగల్, కొత్తగూడెం, విశాఖపట్నం, ఆదిలాబాద్, ఆకాశవాణి కేంద్రాల నుంచి అసంఖ్యాక ప్రసంగాలు, ఇంటర్వ్యూలు ఇచ్చారు.

సామల సదాశివ 1963 నుంచి 1983 వరకు ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ ఉర్దూ సలహా సంఘం సభ్యులుగా, 1991 నుంచి 1994 వరకు కాకతీయ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులుగా పని చేశారు. ఆయన చేసిన అంజత్ రుబాయిలు అనువాదానికి 1964లో గుర్తించిన ప్రభుత్వం ఉత్తమ అనువాద రచనగా ఉంది. 1968లో పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ ప్రదానం. 1994లో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం ప్రతిభా పురస్కారం, 2002లో కాకతీయ విశ్వ విద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ ప్రదానం, 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్8 రాజశేఖర్ రెడ్డి ప్రతిభా రాజీవ పురస్కారం ప్రదానం. 2011, డిసెంబర్ 21న స్వరలయలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు ప్రకటించి ఫిబ్రవరి 14న ఢిల్లీలో ప్రదానం చేశారు.

సదాశివ ఉపాధ్యాయుడిగా ఉద్యోగంలో ప్రవేశించి ప్రిన్సిపల్ గా రిటైర్ అయ్యి ఆదిలాబాదు పట్టణంలో స్థిరపడి సదాశివ 2012 ఆగస్టు 7న ఆగస్టు 2012 శ్రావణ బహుళ పంచమిన గుండెపోటుతో శాశ్వతంగా ఈ లోకాన్ని వీడి వెళ్ళారు

# పెద్దపల్లి పార్లమెంట్ ఎవరికీ దక్కనుందో!

## కాకలు తీరిన 'కాకా' వారసుడికా?

### ప్రజలను, నాయకులను నమ్ముకున్న 'ఈశ్వరు' డికా?

### ప్రపంచ దేశాలకు విశ్వ గురువుగా పేరొందిన కాషాయ సైనికుడు ' గోమాస' కా?



జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 10 (ప్రజామంటలు):

పెద్దపెల్లి లో కమలం వికసించేనా అనే సందేహం స్పష్టంగా కనిపిస్తుండగా, గతంలో నుండి పెద్దపల్లి పార్లమెంట్ లోని మంచిర్యాల, ధర్మపురి, పెద్దపల్లి, రామగుండం నుండి ఇప్పటి వరకు హిందుత్వం, క్రింది స్థాయి కార్యకర్తల సంకల్పం బలంగా ఉన్నప్పటికీ పోలింగ్ సమీపిస్తున్న నాయకులు పెద్దపల్లి పార్లమెంట్ లోని నియోజకవర్గాల ప్రచారంలో భాగస్వాములు కాకపోగా పక్క పార్టీల వైపు తొంగి చూస్తున్నరనే ప్రజల్లో చర్చ ఒక వైపు.గతంలో వివేకానంద నే తమ పెద్ద దిక్కుగా ఎంపీ గా, ఎమ్మెల్యే గా తనపై ఆశలు పెట్టుకొని వారితో మమ్మేకమై వారితో బీజేపీ పార్టీలో పని చేసిన సెంటిమెంట్ తో ప్రస్తుతం నాయకులు కాషాయ పార్టీ కోసం పోరాటం చేస్తారా లేదా అనే సందేహం మరోవైపు అన్నట్లుంది. పెద్దపల్లి పార్లమెంట్ లో కాషాయం ఖాతాతీయలేక పార్టీని వదలలేక కార్యకర్తలలో మనో వేదన మొదలైంది.

**కారు పార్టీలో జోష్:**

నింపుతున్న మాజీ సీఎం కెసిఆర్ తరచూ రోడ్డు షో లతో ప్రజలకు దగ్గరవుతున్నరు. మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమకారుడు, సింగరేణి కార్మికులు గా అనుభవం కల్గిన కొప్పుల ఈశ్వర్ మిస్టర్ కూల్ గా రాష్ట్ర స్థాయి నుండి గ్రామ స్థాయి లో తనకున్న మంచి పేరు,వ్యక్తిత్వం, ఆదరణ అభిమానాలు తనని గట్టెకిస్తాయి అని ప్రగడమైన విశ్వసం తో తనతో కలిసి పని చేసిన నాయకులు, తాను చేసిన అభివృద్ధి పనులు తనకు కొండంత అండగా ఉంటాయని నమ్ముతున్నారు.



**గులాబీ శ్రేణులలో ఉత్సాహం నింపుతున్న ఈశ్వర్ కూతురు 'నందిని'**

యువతకు స్ఫూర్తిగా గులాబీ శ్రేణులలో ఉత్సహం నింపుతూ తన కూతురు నందిని ప్రజలతో మాట్లాడుతు ఈ ఒక్కసారి ఆలోచించండి, ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ఈశ్వర్ అన్నగా మీముందుకు వచ్చిండు, మీరు నమ్మిన మీ స్థానిక నాయకులు మిమ్ములను మోసం చేసి ఇబ్బంది పెట్టినారు కానీ నాయకులు మిమ్ములను ఇబ్బంది పెడితే వారికీ స్థానిక ఎలక్షన్ లలో బుద్ది చెప్పండి. న్యాయం ధర్మం కోసం పరితపించే మీ ఈశ్వరుడు అయిన మా నాన్న కి పెద్దపల్లి ఎంపీ గా అవకాశం ఇవ్వండి అని ప్రజలను వేడుకోవడం చర్చనీయ అంశం.

సీఎం రేవంత్ రెడ్డి జన జాతర సభలకు జనం నీరాజనాలు పలుకుతుండగా పెద్దపల్లి ఎంపీ కాకా కుటుంబానికే దక్కనుందా అనే చర్చ ప్రజల్లో విస్తృత కొనసాగుతుంది.పెద్దపల్లి పార్లమెంట్ పై పట్టున్న తాత మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకట్ స్వామి కుటుంబ నేపథ్యంలో తండ్రి వివేక్ ఎంపీ చేసి ప్రజలతో, నాయకులతో కలసిపోయే బలమైన నాయకులు కాగా మంత్రి శ్రీధర్ బాబు అండదండలు,పార్టీ ఆపదలో ఉన్న సమయం లో నేనున్న అంటూ అప్పటి మాజీ మంత్రి గా, ఎమ్మెల్యే గా ప్రస్తుతం మంత్రి గా మంచిర్యాల, ధర్మపురి, రామగుండం, మంథని,



బెల్లంపల్లి, చెన్నూర్, పెద్దపల్లి నియోజకవర్గం లపై పట్టు సాధించిన సౌమ్యులు గా పేరున్న మంత్రి శ్రీధర్ బాబు పార్లమెంట్ ఇంచార్జ్ గా హస్తం భారీ మెజారిటీ తో ప్రభంజనం సృష్టించం కాయంగా ప్రచార హెూరు జరుగున్న పరిస్థితులు కనబడటం ఒక ఎత్తు. పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గం లలో శాసనసభ్యులు గా ప్రతిపక్షం కి అవకాశం ఇవ్వకుండా మంచి మెజారిటీ తో గెలిచిన సీనియర్ ఎమ్మెల్యేలు ఉండడం ప్రతి నియోజకవర్గం లో తామే పార్లమెంట్ అభ్యర్థి అన్నట్లుగా ప్రచారాలు ఉధృతం చేయడం అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి కలిసోచ్చే కాలంగా పార్లమెంట్ పరిధిలో వాతావరణం మారిపోయింది. పది సంవత్సరాలనుండి కసి తో ఎప్పుడా అని ఎదిరి చూసిన బలమైన నాయకులు, క్రమశిక్షణ తో మేమున్నాం అంటూ పని చేసే కార్యకర్తలు మిగితా పార్టీలకు మేమేమి తీసుపోము అన్నట్లు కార్యకర్తలే ప్రచారం ముమ్మరం చేయడం కాంగ్రెస్ పార్టీకి బలం చేకూరుతుంది. ఏది ఏమైనప్పటికి గతం లో కంచుకోటగా కాంగ్రెస్ కి, పది సంవత్సరాలు బి ఆర్ యస్ కు అవకాశం ఇచ్చిన పెద్దపల్లి పార్లమెంట్ ఓటర్లు ఈసారి కాంగ్రెస్ ఇచ్చిన గ్యారంటీ లకు ఓటు వేస్తారా?

ప్రజలు ఓటు ఎటు వేస్తారో!...

సాగు, త్రాగు నీటి ప్రాజెక్టులు, రోడ్లు, ప్రజలకు అందించిన పథకాలు, అన్ని తామే అభివృద్ధి చేశాం అనే బి ఆర్ యస్ కు వేస్తారా? లేదా నమో మోడి, జై శ్రీరామ్, హిందుత్వం కోసం మేమున్నాం అంటున్న, మోడీ కేంద్ర ప్రభుత్వం హయంలో చేసిన పలు జన సంక్షేమ ప్రయోజనాలు అందించిన బీజేపీ కి ఓటు వేస్తారో వేచి చూడాల్సిందే.

# ధాన్యం తరుగు తీయకుండా త్వరగా తరలించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



భీర్పూర్ మే 10 (ప్రజామంటలు):

బీర్పూరు మండల కేంద్రంలో మోతీ నగర్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి,అకాల వర్షాలకు తడిసిన ధాన్యం ను పరిశీలించిన జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్. ఇప్పటి వరకు బీర్ పూర్ మోతీ నగర్ కేంద్రం లో 7 లారిల ధాన్యం మాత్రమే తరలించారు.3 రోజులకు ఒక లారి చొప్పున తరలించారు.ప్రతి రోజూ రెండు లారి లు రావాలి.తడిసిన వడ్లు కొనుగోలు చేయాలి.42 కిలోలతో తూకం వేస్తున్నారు రైతుకు నష్టం చేస్తున్నారు.ఒక్కో గ్రామానికి ఇప్పటికీ లారి వచ్చిన పరిస్తితి లేదు.గతంలో ప్రశ్నించిన నాయకులు ఇప్పుడు నోరు విప్పడం లేదు.ప్రణాళికతో ధాన్యం కొనుగోలు చేసి ఉంటే ఈ పరిస్తితి వచ్చేది కాదు.ధాన్యం కొనుగోలు చేసి తరలించడం ఆలస్యం కావడం వల్ల వెయిట్ లాస్ అయి రైతుకు నష్టం కలుగుతుంది.కాంగ్రెస్ నాయకులు రైస్ మిల్లర్ల తో కుమ్మక్కు అయ్యారా. జీవన్ రెడ్డి కి ఇంకా ఎమ్మెల్సీ గా 1 ఏడాది పదవికాలం ఉంది. ఓట్ల కోసం రైతుల కష్టాలు మరిచారు. సంక్షేమ పథకాల అమలు లో ఓట్ల కంటే ముందే చేతులెత్తారు కాంగ్రెస్ సర్కార్.బోనస్,రైతు భీమా,రైతు బంధు, ధాన్యం కొనుగోలు లేదు.కాంగ్రెస్ నాయకులు బాండ్ పేపర్ రాసి ఓట్లు అడిగారు. 5 నెలలు గడుస్తున్నా రైతులకు న్యాయం చేయడం లేదు. హామీ నెరవేర్చ లేని కాంగ్రెస్ పార్టీ నీ ప్రజలు ఓట్ల తో సమాధానం చెప్తారు.ధాన్యం త్వరితగతిన తరలించి విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను,ప్రభుత్వాన్ని కోరుతున్నాం. జాయింట్ కలెక్టర్ ను కూడా ఇటీవల కలవడం జరిగింది అని రైతుల పక్షాన నిలబడి కొట్లాడుతాం అని రైతులు ధైర్యంగా ఉండాలని, సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే డా. సంజయ్ అన్నారు. ఎమ్మెల్యే వెంట కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు,మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, నాయకులు మహిపాల్ రెడ్డి, హరీష్, సుమన్, సుధాకర్, నరేందర్, మండల ఉప అధ్యక్షులు శ్రీనివాస్ రావు, యూత్ అధ్యక్షులు రామచంద్రం గౌడ్, ప్రధాన కార్యదర్శి అజిత్ రావు, రైతులు, నాయకులు, తదితరులు ఉన్నారు.

# బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలి

**హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మాదిగ**



భీమదేవరపల్లి మే 10 (ప్రజామంటలు):

బిజెపి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసం హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ, ఎర్రబెల్లి, ముత్తారం, మంగళపల్లి, వంగర గ్రామాలలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో గడప గడపకు తిరుగుతూ కమలం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో బండి సంజయ్ ని గెలిపించుకోవాలని ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ప్రధానమంత్రి ఎస్సీ వర్గీకరణ కోసం హామీ ఇవ్వడంతో ఎమ్మార్పీఎస్ దాని అనుబంధ సంఘాలు మద్దతు తెలిపాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల అధ్యక్షులు నక్క సునీల్, ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు పార్నందుల సురేష్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి దిలీప్, ఉపాధ్యక్షులు కనకం రాజ్ కుమార్, సహాయ కార్యదర్శి రమేష్, రాజేందర్, సంపత్, మొగిలి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా : కాంగ్రెస్ ఎం.పీ. అభ్యర్థి జీవన్ రెడ్డి

రాయికల్ మే 10 (ప్రజామంటలు):

ప్రజలు ఆలోచించి ఆశీర్వదించి చేతి గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని రాయికల్ మండలాన్ని అభివృద్ధి బాటలో ఉంచుతానని, రైతులకు రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని అలాగే రైతు బంధు అయిదు ఎకరాల వాళ్ళకి అని అంటున్నారని కానీ భూ విస్తీర్ణం ఎంత ఉన్న రైతు భరోసా కల్పిస్తామని, రాష్ట్రంలో రైతులందరికీ ఉచిత విద్యుత్ అందిస్తున్న దేశంలోనే ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని దేశంలోనే రైతు కూలీల కోసం ఉపాధి హామీ పథకం తీసుకొచ్చి దాని ద్వారా వారికి పనితో పాటు ఫలితాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని మరువద్దని, గత పది సంవత్సరాలుగా బీడీ కార్మికులకు పెన్షన్ ఇయ్యాల్సిన బాధ్యత ఆ ప్రభుత్వంపై ఉండే కానీ 2014 వరకు ప్రావిడెంట్ ఫండ్ కార్డు ఉన్నవారికి బీడీ పెన్షన్ ఇచ్చి 2014 తర్వాత వచ్చిన పిఎఫ్ కు పెన్షన్ ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ బీడీ కార్మికుల సంక్షేమ పట్ల నిబద్ధతతో పెన్షన్ బిడి చేసే ప్రతి కార్మికులకు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమ పట్ల భారతీయ జనతా పార్టీ ఏనాడు ఆలోచించలేదని అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మరియు 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంతో పాటు సిలిండర్ సబ్సిడీ అనేక సంక్షేమ పథకాలు కల్పించామని ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇప్పించే బాధ్యత నాదే అని మొన్న ఓడిపోయిన ప్రజల మధ్యలోనే ప్రజల కోసమే పని చేస్తున్నానని మీ ఆదరణ అభిమానం నన్ను కట్టిపడేసిందని మిషన్ భగీరథ ద్వారా నీళ్లు రావడం లేదని ఏ ప్రాంతంలో ప్రతి చెరువును తవ్వించి నీటి వనరులను కాపాడిన ఘనత తనదేనని రాయికల్ పట్టణానికి నీటి ఎద్దడి నివారించేందుకు రామాజీపేట ఫిల్టర్ బ్రెడ్ ను పునర్నిర్మాణం చేస్తామని ఇప్పటివరకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని ప్రజలు ఆలోచించి ఆశీర్వదించి ఓటు వేయాలని రానున్న కాలంలో ఉన్నత విద్య అందుబాటులోకి తీసుకువచ్చి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తామని దానితోపాటు అగ్నిమాపక ప్రమాదాల నివారించుటకు ఫైర్ స్టేషన్ ఏర్పాటు తో పాటు వైద్య సౌకర్యాలు మెరుగుపరిచి 100 పడకల ఆసుపత్రి ని ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ ఆసుపత్రి భూమిని కబ్జా కాకుండా కాపాడుతామని కాంగ్రెస్ ఎం.పీ. అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు.



ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి మాధవి, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు రవీందర్ రావు, మ్యాకల రమేష్ అనురాధ, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహిపాల్, వివిధ గ్రామాల్లోని తాజా మాజీ సర్పంచులు, నాయకులు పొన్నం శ్రీకాంత్ గౌడ్. రాకేష్, నాగరాజు, శేఖర్, సాగర్ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోక్ సభ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత

### 2247 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు

### శాంతియుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహణ

### క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి

### జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్



జగిత్యాల మే 10 (ప్రజామంటలు):

అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే లోక్ సభ ఎన్నికలకు కూడా ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పరంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా ఎస్పీ శ్రీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.... జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పి తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నాం.శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాలో 2247 మంది జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది ,ప్రతి మండలానికి ఇన్స్పెక్టర్ స్థాయి అధికరితో ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు, 97 రూట్ మొబైల్స్, 20 క్విక్ రియాక్షన్ టీమ్స్ క్యూ ఆర్ టీ)/ స్ట్రయికింగ్ ఫోర్స్/ స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్/ , కేంద్ర బలగాలు, ఛత్తీస్గఢ్ హెూమ్ గార్డ్స్ -800 మంది, సి ఐడి- పోలీస్- అంతే కాకుండా పోలింగ్ స్టేషన్లో ఎన్ సి సి / ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ కూడా ఉపయోగిస్తామని అన్నారు.

**జిల్లా లోని పోలింగ్ కేంద్రాల వివరాలు:**

జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషను లు 927, సాధారణ పోలింగ్ స్టేషన్లు 807 , సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 120. జిల్లా వ్యాప్తంగా 8,19,838 మంది ఓటర్లు ఉన్నారని ఇందులో పురుషులు 3,92,257 మంది, మహిళ లు 4,27,546 మంది, ట్రాన్స్ జెండర్స్ 35 మంది ఉన్నారని అన్నారు.

స్వాధీన పరుచుకున్న వివరాలు :

ఇప్పటివరకు

స్వాధీనపరచుకున్న నగదు 2,21 ,53,310 రూపాయలు. లిక్కర్ లీటర్ల లో 2769 సుమారుగా అంచనా విలువ 14,43,015 రూపాయలు.

ఇతర సామాగ్రి: సుమారుగా అంచన విలువ 67,45,011 రూపాయలు.

గోల్డ్: 1.506 కె జి లు సుమారుగా అంచన విలువ 90,00,000 రూపాయలు.

గంజాయి: 15.81 కె జి లు సుమారుగా అంచన విలువ 3,95,000 రూపాయలు.

సీజ్ చేసినా నగదు, లిక్కర్, గంజా గోల్డ్, ఇతర వస్తువుల విలువ మొత్తం విలువ 3,97,36,336 రూపాయలు. జిల్లాలో ఇప్పటివరకు బైండోవర్ చేయబడిన వ్యక్తులు 612 మంది. గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను మరియు అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేయడమైనదని, రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగింది. 246 ఎన్ బి డబ్లు ఎగ్జిక్యూట్ చేయడం జరిగింది అన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనాలపై కఠినంగా ఉన్నామన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజు నుండి ఇప్పటివరకు జిలాల్లో ఎన్నికల నియామావళి ఉల్లంఘన కేసులు 06 నమోదు కావడం జరుగుతుందన్నారు.

**లైసెన్సుడు ఆయుధముల డిపాజిట్:**

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్సు కలిగిన ఆయుధములు అన్నియు డిపాజిట్ కొరకు అండర్ సెక్షన్ 144 .సి ఆర్. పి సి అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగింది , ఇప్పటికే జిల్లా లో ఉన్న మొత్తం 45 ఆయుధములు డిపాజిట్ కాబడినవి. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వారు స్థానికంగా ఎవరు ఉందరాదని, లాడ్జీలు, గెస్ట్హౌస్లు, హెూటళ్ళలో బస చేస్తున్న ఇతర ప్రాంతాల వారు, రాజకీయ పార్టీల వారు ఉండకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు.

**జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలి:**

జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళు న్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# కాంగ్రెస్ లో చేరిన బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కూన సంతోష్

చిగురుమామిడి మే 10 (ప్రజామంటలు):

బీజేపీ చిగురుమామిడి మండల ఉపాధ్యక్షుడు కూన సంతోష్ కుమార్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం సాయంత్రం మంత్రి నివాసంలో బిజెపి నేత కూన సంతోష్ కుమార్ తోపాటు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుట్ల చంద్రయ్య బిజెపి యూత్ లీడర్స్ మామిడాల రాజశేఖర్ విష్ణు తదితరులకు మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు సంతోష్ కుమార్ మాట్లాడుతూ.... బిజెపి పార్టీలో మొదటి నుండి కష్టపడిన నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని కొత్తగా వచ్చిన వారికి పదవులు ఇవ్వడం పట్ల తాను తన పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీల అమలుతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం పట్ల కాంగ్రెస్ పార్టీలో స్థానిక శాసనసభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు కర్ణకంటి మంజులా రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగిందన్నారు. నియోజవర్గ అభివృద్ధికి సైతం మంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరీంనగర్ ఎంపీగా వెలిచాల రాజేందర్రావు గెలుపుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.









## పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో వొడితల ప్రణవ్ రావు

ఇల్లందకుంట మే 10 (ప్రజామంటలు): ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ పనులు చేస్తూన్న ప్రజల వద్దకు వెళ్ళి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కి మద్దతుగా చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మేజారిటితో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నీయేజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ రావు అలాగే మండల మరియు గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బండి సంజయ్ కి సంపూర్ణ మద్దతు ప్రకటించిన 'మున్నూరుకాపు సంఘం, తెలంగాణ'

### బీసీ బిడ్డను రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలి

### చింతపండు మహేందర్ విజ్ఞప్తి



కరీంనగర్ టౌన్, మే 10 (ప్రజామంటలు): మున్నూరుకాపు సంఘం తెలంగాణ మరియు మున్నూరుకాపు యువత ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ బిజెపి పార్టీ అభ్యర్థిగా కమలం పూర్తి పైన పోటీ చేస్తా ఉన్న బండి సంజయ్ కే మా సంపూర్ణ మద్దతును తెలియజేస్తాము అని మున్నూరు కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ అన్నారు. ఈరోజు మున్నూరుకాపు సంఘం తెలంగాణ మరియు మున్నూరుకాపు యువత ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ అధ్యక్షతన మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ మాట్లాడుతూ.... కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ బిడ్డ, మున్నూరు కాపు ముద్దుబిడ్డ బండి సంజయ్ కు సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నాం అన్నారు. బీసీ బిడ్డ మున్నూరుకాపు ముద్దుబిడ్డ బండి సంజయ్ ను కరీంనగర్ పార్లమెంట్ నుంచి రెండోసారి 2 లక్షల మెజారిటీతో ఢిల్లీకి పంపించి కేంద్రమంత్రి పదవి వరించేలా భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునివ్వడం జరురిగింది.మున్నూరుకాపు బిడ్డకి కేంద్రం మంత్రి కావాలన్నా బీసీ రాజ్యాధికారం రావాలన్నా అది బండి సంజయ్ గెలుపుతోనే సాధ్యమని తెలియజేస్తున్నాం అన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో మున్నురుకాపులు సామాజికంగా ఆర్థికంగా, రాజకీయంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాజకీయంగా మనం వెడకబడుతుండటమే దీనికి ప్రధాన కారణం కాబట్టి మున్నూరు కాపులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అది కరీంనగర్ పార్లమెంట్ లో ఉన్న మున్నూరుకాపు కుల బాంధవులతోనే సాధ్యమని తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగురాల రాజేష్, సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమ్మడిశెట్టి మోహన్, రాష్ట్ర నాయకులు చీరంజి తిరుపతి యువత జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీను, కుల బాంధవులు పాల్గొన్నారు.

## భోగంపాడు లో కాంగ్రెస్ విస్తృత ప్రచారం

ఇల్లందకుంట మే 10 (ప్రజామంటలు): ఇల్లందకుంట మండలం భోగంపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధి హామీ పనులు చేస్తూన్న కూలిల వద్దకు వెల్లి కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గారి చేతి గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని. విస్తృత స్థాయిలో ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో ఎక్కటి సంజీవరెడ్డి, కళ్ళేం తిరుపతి రెడ్డి, కుంట శ్రీనివాస్ రెడ్డి, కళ్ళేం శ్రీనివాస్ రెడ్డి, ఎక్కటి మల్లారెడ్డి, అలాగే నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







## ప్రజా పాలనలో సామాన్యుడికి న్యాయం

### ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ

జమ్మికుంట మే 10 (ప్రజామంటలు): జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు చేతి గుర్తుకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా గ్రామంలోని వాడవాడల తిరుగుతూ ప్రజలను అభ్యర్థించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలౌతున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల విద్యుత్ ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత గ్యాస్, ఆరోగ్య శ్రీ పథకం 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు, ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ, గృహలక్ష్మి ఐదు లక్షల రూపాయలు తదితర సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు ఎగేటి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల మాజీ అధ్యక్షుడు అంబాల రాజు, సీనియర్ నాయకులు చిన్నబోయిన రమేష్, కస్తూరి రాములు, జన్నె రమేష్, మ్యాకమల్ల వెంకటేష్, వడ్లూరి రాములు, మహమ్మద్ ఫయాజ్, రామిడి సూర్యతేజా రెడ్డి, మ్యాకమల్ల రామకృష్ణ, అంబాల రమేష్, మ్యాకమల్ల బాబు, పల్లకొండ సమ్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

## మోడీ చరిష్మాతో బిజెపి 400 సీట్లు గెలవడం ఖాయం

### జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డా. బోగ శ్రావణి




రాయికల్ మే 10 (ప్రజామంటలు): మోడీ చరిష్మాతో 400 సీట్లు గెలవడం ఖాయమని జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ బోగ శ్రావణి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయికల్ మండలం భూపతిపూర్, ఇటిక్యాల్ గ్రామాలలో బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణిఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికలకు ఎజెండా కరువైందని, ప్రజల్లోకి వెళ్లి ఏ విధంగా ఓట్లు అడగాలో కాంగ్రెస్ నాయకులకు అర్థం కావడం లేదని అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే బిజెపి ప్రధాన ఎజెండాగా నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు, బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సి.ఏ.ఏ. మరియు ఎన్.ఆర్.సి. వంటి చట్టాలను అమలు చేసి తీరుతుందన్నారు.

నిజాంబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో గతంలో ఏనాడు లేని విధంగా నిజాంబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కేంద్ర ప్రభుత్వం నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు రైతుల చిరకాల స్వప్నం నెరవేర్చిన వారయ్యారు.ప్రజలు మరోసారి భారత ప్రధానిగా మోడీ ని ఆశీర్వదిస్తారని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మరోసారి కాషాయ జెండా ఎగురవేసి ధర్మపురి అరవింద్ ని రెండోసారి ఎంపీగా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల అధ్యక్షులు అన్నవేని వేణు, ఫాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి, ఫాక్స్ చైర్మన్ మహిపతి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తీపి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంగళారపు లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కుంటల రమేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు మరియు మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ను పరామర్శించిన ఎమ్మెల్యే



రాయికల్ మే 10 (ప్రజామంటలు): రాయికల్ మండల కుమ్మరిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ స్వప్న భర్త బిఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర రెడ్డి రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడగా వారిని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాలఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ .

వెంట బిఆర్ఎస్ యువ నాయకులు ఎల్ కార్తీక్, మండల పార్టీ అధ్యక్షుడు కోల శ్రీనివాస్, వైస్ ఎంపీపీ మహేశ్వర రావు, ఎంపీటీసీ ల జిల్లా ఫోరం అధ్యక్షులు నాగరాజు, సీనియర్ నాయకులు సురేందర్ నాయక్, మండల పార్టీ ఉప అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తిరుపతి గౌడ్, నాయకులు రాజు, వంశి, నవీన్, సాగర్, శేఖర్, మధు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న వీణవంక మాజీ సర్పంచ్

జమ్మికుంట మే 10 (ప్రజామంటలు): వీణవంక మాజీ సర్పంచ్ చీన్నాల ఐలయ్య యాదవ్ తన అనుచరులతో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వోడితల ప్రణవ్ ఆధ్వర్యంలో చిన్నాల ఐలయ్య యాదవ్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి వివిధ గ్రామాల్లోని ప్రజలు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సమచిత స్థానం ఇవ్వడం జరుగుతుందని అన్ని వర్గాల ప్రజలతో మమేకమై ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని, రానున్న రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చుటకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు.

## బీజేపీ గెలుపు.. ప్రగతికి మలుపు..

### జడ్పీటీసీ శ్రీరామ్ శ్యామ్



జమ్మికుంట మే 10 (ప్రజామంటలు): ఆబాది జమ్మికుంటలో బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు గెలుపు కోసం బిజెపి పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట జడ్పిటిసి సభ్యులు డాక్టర్. శ్రీరామ్ శ్యామ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆకుల ఆకుల రాజేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ా%. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ గతంలో కరీంనగర్ పార్లమెంటు అభివృద్ధి కోసం వందల కోట్ల నిధులు తీసుకొచ్చి కరీంనగర్ పట్టణాన్ని కాకుండా, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోగల గ్రామాలను ఎంతగానో అభివృద్ధి చేశారని వారు గుర్తు చేశారు. బండి సంజయ్ కుమార్ గెలుపు కోసం ఇంటింటా తిరుగుతూ బిజెపి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంట వివరించారు. భారతదేశానికి మూడోసారి ప్రధాన మోడీ కావాలని యావత్ భారతదేశం కోరుకుంటుందని వారు గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం అధికారులకు వస్తే భారతదేశం అభివృద్ధి దిశల సాదిస్తుందని ప్రపంచంలో ఆర్థిక అభివృద్ధి సూచిలో ఐదో స్థానంలో తీసుకురావడంలో మోడీ ఎంతగానో కృషి చేశారని వారు కొనియాడారు. బిజెపి పార్టీ ధర్మం కోసం పనిచేసే పార్టీ అని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ చాలా సంవత్సరాలు భారతదేశని పరిపాలించినప్పటికీ కూడా కాశ్మీర్ సమస్య పరిష్కరించలేక పోయిందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం దేశానికి ఆదర్శవంత పరిపాలన అందించిందని వారు కొనియాడారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ గెలుపు కరీంనగర్ అభివృద్ధి మలుపుగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వార్డు అధ్యక్షులు శివ కైలాసకోటి గణేష్, బిజెపి యువ నాయకులు ఎర్ర రాజు వెంకటేష్ శ్రీనాథ్, శ్రీరామ్ రోహిత్ ప్రీతం, మహిళా ప్రజా ప్రతినిధులు, ఇతర నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## రేచపల్లి గ్రామంలో బిజెపి ఎంపీ అభ్యర్థి అరవింద్ కి మద్దతుగా

### ప్రచారం నిర్వహించిన డా. బోగ శ్రావణి ప్రవీణ్



సారంగాపూర్ మే 10 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కి మద్దతుగా సారంగపూర్ మండల్ రేచపల్లి గ్రామంలో నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు దిటి వెంకటేష్, మండల కార్యదర్శి కల్లూరి రాజు, ఎస్టి మోర్చా అధ్యక్షులు గుగులోతు మల్లేష్, బూత్ అధ్యక్షులు సంజీవ్ చారి, వెంకటేష్ గౌడ్, అంజన్న నాయక్, చెన్నవేణి రాజేష్, బిజెపి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



గొల్లపెల్లి మే 10 (ప్రజామంటలు): రైతులు పండించిన వరి ధాన్యంను త్వరగా తూకం వేసి మిల్లులకు పంపించాలని అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. గొల్లపల్లి సహకార పరపతి సంఘం ఆధ్వర్యం లోని రాపల్లి, ఇబ్రహీంనగర్ (శ్రీరాములపల్లి) లలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ%ా%. ధాన్యం కేంద్రాలకు వచ్చిన వరి పంటను తొందరగా కాంటా వేసి మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల వలన పంట తడిసిపోతుంది అని, ఆయా కేంద్రాల నుండి ధాన్యం తరలించాలని అన్నారు. ఎప్పటికప్పుడు ట్యాబ్ రికార్డులలో ఎంట్రీ నమోదు చేయాలని అన్నారు. ఆయన వెంట పలువురు అధికారులు ఉన్నారు.




## కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని కులాలకు సముచిత స్థానం

### రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్న బిజెపి

### మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్

జమ్మికుంట మే 10 (ప్రజామంటలు): కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్ని కులాలకు సముచిత స్థానం ఇవ్వడం జరిగిందని, రాజ్యాంగ పరిరక్షణ విషయంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో దళిత గిరిజన ప్రజా చైతన్య యాత్ర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ.... బిజెపి ప్రభుత్వం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని, రిజర్వేషన్లు ఎత్తివేసేటువంటి కుట్రకు తెరతీస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ హయాంలో అనేకమైనటువంటి సంస్థలను ఏర్పాటు చేసి పేద బడుగు బలహీన వర్గాల వారికి అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. బిజెపి ప్రతి సంవత్సరాల కాలంలో ఏవైనా సంస్థలు స్థాపించి వాటిలో ఉద్యోగ అవకాశాలు కల్పించారా ఆలోచించాలని కోరారు. రాజ్యాంగంలో రాసిన హక్కుల ఫలితంగానే దళితులకు గౌరవం ఇవ్వడం జరుగుతుందని, రిజర్వేషన్లు ఎత్తివేస్తే మన హక్కులను కోల్పోయి మళ్లీ దుర్భర జీవితాలను గడపాల్సి వస్తుందని పేర్కొన్నారు. హుజరాబాద్ లో మొదలైన ఈ ఉద్యమం భారత దేశ వ్యాప్తంగా ఉధృతవై రిజర్వేషన్లను రద్దు చేస్తామన్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి తీరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోలుగురి సదయ్య, మారేపల్లి బిక్షపతి, కోడిగుటి మొగిలి, సుంకరి రమేష్, సారంగపాణి, పర్లపెల్లి నాగరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి దానం కు మద్దతుగా సనత్ నగర్ లో కాంగ్రెస్ నేతల జోరుగా ప్రచారం





సికింద్రాబాద్ మే 10 (ప్రజామంటలు): సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్ కు మద్దతుగా సనత్ నగర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. పీసీసీ మెంబర్ మర్రి ఆదిత్యారెడ్డి ఆదేశాల మేరకు సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. సనత్ నగర్ లోని సుభాష్ నగర్, జెక్ కాలనీ, భద్ర అపార్ట్ మెంట్ లో ఎన్నికల క్యాంపెయిన్ నిర్వహించి, ఓటర్లను స్వయంగా కలుసుకొని మద్దతు కోరారు. ఆరు గ్యారెంటీలతో రాష్ట్రంలో పేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని, పేదల సంక్షేమం, అభివృద్ధియే కాంగ్రెస్ పార్టీయే లక్ష్యమని నాయకులు అన్నారు. దేశాన్ని మతాల పేర విభజించి, లాభ పడాలని కుట్ర పన్నుతున్న బీజేపీ కి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనకు ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. ప్రచార పాదయాత్రలో పీసీసీ సెక్రటరీ ఎన్.విఠల్, సీనియర్ నాయకులు గంగాధర్ గుప్తా, మాజీ కార్పొరేటర్ అయుభ్ ఖాన్, శైలేష్ గౌడ్, సత్యనారాయణ, ఎలీషా విజయ్ కుమార్, కుమార్ రాజ్, రమేశ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నుండి కాంగ్రెస్ లో చేరిన కొయ్యడ కార్తీక్



అక్కన్నపేట మే 10 (ప్రజామంటలు): హుస్నాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో బిజెపి పార్టీకి చెందిన కొయ్యడ కార్తీక్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. హుస్నాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం, ప్రజాసేవ చేయాలనే కాంక్షతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రాంతాభివృద్ధి కోసం పనిచేస్తానని కార్తీక్ అన్నారు. ఈ సందర్భంగా టిపిసిసి మెంబర్ కెడం లింగమూర్తి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, అక్కన్నపేట మండలం తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, సీనియర్ నాయకులు చిత్తారు రవి, పొన్నం అనూప్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



**సిరపురం మహేందర్ ఆధ్వర్యంలో టి. జీవన్ రెడ్డి, నిజామాబాద్ ఎం.పి. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి మద్దతుగా జగిత్యాలలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు.**

# సింహాచలం అప్పన్న నిజరూప దర్శనం

- స్వామి దర్శనం కోసం భారీగా చేరుకున్న భక్తులు
- తొలిదర్శనం చేసుకున్న అశోకగజపతి దంపతులు



విశాఖపట్టణం,మే10 (ప్రజా మంటలు): వైశాఖ శుద్ధ తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలంలో చందనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేకువజామున ఒంటి గంటకు సుప్రభాత సేవతో అప్పన్న స్వామిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి దేహంపై ఉన్న చందనాన్ని తొలగించి నిజరూపంలోకి తీసుకొచ్చారు. వేకువజాము నుంచే సింహగిరిపై భక్తులు బారులు తీరారు. గోవింద నామాలతో సింహాచల పుణ్యక్షేత్రం మారుమోగుతోంది. ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం అప్పన్న స్వామి చందనోత్సవం సందర్భంగా స్వామి భక్తులకు నిజరూప దర్శనం ఇస్తున్నారు. ఆలయ అనువంశీ ధర్మకర్త అశోక్‌గజపతి రాజు కుటుంబ సభ్యులు తొలి పూజ చేసుకున్నారు. అలాగే స్వరూపానంద సరస్వతి, దేవదాయ శాఖ, అధికారులు, పలువురు న్యాయమూర్తులు.. స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. శుక్రవారం తెల్లవారి జాము మూడు గంటల నుంచి ఆలయ అధికారులు సాధారణ భక్తులకు దర్శనం కల్పించారు. గత ఏడాది ఇబ్బందుల నేపథ్యంలో ఈసారి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. స్వామివారి నిజరూప దర్శనం చేసుకునేందుకు భక్తులు పోటెత్తారు. కాగా స్వామి వారి నిజరూపాన్ని భక్తులు దర్శించుకునేందుకు ఈ నేల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు టికెట్లు విక్రయించారు. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న చందనోత్సవం నిర్వహిస్తున్నారు. స్వామివారి నిజరూప దర్శన టికెట్లు రూ.300, రూ.వెయ్యి టికెట్లు బ్యాంకుల ద్వారా, సింహగిరిపై టికెట్ల విక్రయ కేంద్రాల ద్వారా భక్తులకు అందుబాటులో ఉంచారు. ఈ టికెట్లు లేని భక్తులు ఉచిత దర్శనం క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకోవచ్చు. సింహాద్రి అప్పన్నకు అక్షయ తృతీయ రోజున జరిగే చందనోత్సవం చాలా విశిష్టమైనది.

## బిఆర్ఎస్ వినోద్ కుమార్ కు మద్దతుగా విశ్వనాథ కాలనీలో విస్తృత ప్రచారం

### ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ



భీమదేవరపల్లి మే 10 (ప్రజామంటలు): భారత రాష్ట్ర సమితి కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా విశ్వనాథ కాలనీ గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రచారం చేపట్టారు. ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వల్లెపు రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని 5 నెలల్లోనే 10 ఎండ్లకు వెనక్కి నెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కానీ ఆరు హామీలతో అధికారంలోకి వచ్చిందని ఎంతోకాలం ఈ ప్రభుత్వం కొనసాగదని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ శ్రేణులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.

## బిజెపి ఎంపీ అభ్యర్థికి మద్దతుగా పట్టణంలో డా. భోగ శ్రావణి ప్రచారం

జగిత్యాల మే 10 (ప్రజామంటలు): భారతీయ జనతా పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ గారికి మద్దతుగా జగిత్యాల పట్టణంలోని స్థానిక 28,29,30,41వ వార్డులో స్థానికులను కలిసి నరేంద్ర మోడీ అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరించి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ని గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ డా. బోగ శ్రావణి. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు మహిళా మోర్చా నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ఇసీ ఉత్తర్వులపై ఒకరోజు స్టే

### 13 తరవాతే పథకాలకు నిధుల విడుదల

### హైకోర్టు ఆదేశాల మేరకు అధికారుల ఏర్పాట్లు

అమరావతి,మే10 (ప్రజా మంటలు): రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ), విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు లబ్దిదారులకు జమచేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అంటే 13న ఎన్నికలు పూర్తయిన తరవాతనే పంపిణీ చేపట్టాలని సూచించింది. మరోవైపు ఈ నెల 13న ఓటింగ్ ముగిసేవరకు ఈ పథకాలకు సంబంధించిన నిధులను జమ చేయవద్దంటూ ఈసీ ఈనెల 9న ఇచ్చిన ఉత్తర్వులను 10 వరకు తాత్కాలికంగా పక్కనపెట్టింది. నిధుల పంపిణీకి ఏవిధంగాను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయవద్దని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రవర్తన నియమావళిని అతిక్రమించేలా వేడుకలు నిర్వహించవద్దని.. నేతల జోక్యం లేకుండా చూడాలని తేల్చిచెప్పింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ గురువారం రాత్రి ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులిచ్చారు. ప్రధాన వ్యాజ్యాలపై కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించారు. ఈ నెల 13న పోలింగ్ తేదీ ముగిసే వరకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల సొమ్ము రూ.14,165 కోట్లను లబ్దిదారుల ఖాతాల్లో జమచేయకుండా నిలువరిస్తూ 9న ఈసీ తీసుకున్న నిర్ణయాన్ని, అంతకు ముందు ఈసీ జారీచేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ హైకోర్టులో పలువురు వ్యాజ్యాలు దాఖలు చేశారు. వీటిపై గురువారం హైకోర్టులో సుదీర్ఘ విచారణ జరిగింది. ఈసీ తరఫున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ వాదనలు వినిపించారు. పోలింగ్ ఈ నెల 13తో ముగుస్తుందని, ఆ తర్వాత రోజు రైతులకు పెట్టుబడి రాయితీ, విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను జమచేస్తే అభ్యంతరం లేదన్నారు. ఎన్నికల ప్రక్రియ (జూన్ 6) ముగిసే వరకు నిధులను జమచేయవద్దని గతంలో నిర్ణయం తీసుకున్నామని, రాష్ట్ర ప్రభుత్వం తాజాగా సమర్పించిన వివరాలను పరిశీలించాక పోలింగ్ ముగిసిన మరుసటి రోజు జమ చేయ వచ్చని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల సమాన అవకాశాలు దెబ్బతీయకుండా, లబ్దిదారులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నామ న్నారు. సొమ్మును జమచేసే విషయంలో రెండుమూడు రోజులు వేచిచూస్తే వచ్చే నష్టమేమీ లేదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు జూన్ 6 వరకు ఉన్నప్పటికీ.. ఓటింగ్ అయిన మరుసటి రోజే సొమ్ము జమకు అనుమతి ఇచ్చామన్నారు. వివిధ పథకాల కింద లబ్దిదారులకు రూ. 14,165 కోట్ల పంపిణీకి రాష్ట్రప్రభుత్వం అనుమతి కోరిందన్నారు. ఎన్నికలకు ముందు అంత పెద్దమొత్తంలో సొమ్మును జమచేస్తే ఎన్నికల ప్రక్రియపై ప్రభావం పడుతుందన్నారు. పథకాల సొమ్ము విడుదలకు కొందిమంది మాత్రమే హైకోర్టులో వ్యాజ్యాలు వేశారన్నారు. 13వ తేదీ లోపే నిధులను తమ ఖాతాల్లో జమచేయాలని కోరే హక్కు పిటిషనర్లకు లేదని వాదించారు. మరోవైపు ఈసీ నిర్ణయాన్ని సవాలు చేస్తూ రాష్ట్రప్రభుత్వం వ్యాజ్యం దాఖలు చేయలేదని, లబ్దిదారులు కొందరు మాత్రమే వ్యాజ్యాలు వేశారని గుర్తుచేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి కొత్త పథకాలతోపాటు అమల్లో ఉన్న పథకాలకూ వర్తిస్తుందని వివరించారు. ఆసరా, చేయూత, ఈబీసీ నేస్తం పథకాల లబ్దిదారులకు ఏడాదికి ఒకసారి సొమ్ము జమచేస్తారని గుర్తుచేశారు.



కరవు మండలాలు, బాధిత రైతులను ప్రభుత్వం ఆరునెలల కిందట గుర్తించిందని, ఇప్పటి వరకు సొమ్ము జమచేయకుండా పోలింగ్ తేదీకి రెండుమూడు రోజుల ముందు సొమ్ము జమచేస్తే ఎన్నికలను ప్రభావితం చేసినట్లవుతుందని తెలిపారు. అధికార పార్టీ అభ్యర్థులకు ఎన్నికల్లో అనుచిత లబ్ది కలగకుండా అన్ని పార్టీలకూ సమాన అవకాశాలు కల్పిం చాల్సిన బాధ్యత ఈసీపై ఉందన్నారు. పథకాలకు నిధులను విడుదల చేస్తున్నట్లు ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే ప్రభుత్వం ప్రకటించిం దని, అయితే లబ్దిదారుల ఖాతాల్లో సొమ్ము జమచేసేందుకు ఇంత జాప్యం ఎందుకు జరిగిందో తెలియజేస్తూ ప్రభుత్వం సమర్పించిన వినతిలో పేర్కొన్న కారణాలు సహేతుకంగా లేవని ఈసీ తరపున సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్ పేర్కొన్నారు. వివరణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశామన్నారు. నిబంధనలకు లోబడి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పెట్టుబడి రాయితీ విషయంలో ఆరు నెలలు వేచి చూసిన వారు మరో మూడు, నాలుగు రోజులు వేచి చూడలేరా అని అంటూ ఒకటి, రెండు రోజుల్లో రూ.వేల కోట్లను జమచేస్తే ఎన్నికలపై అది ప్రభావం చూపుతుందన్నారు. వ్యాజ్యాలను కొట్టేయాలని కోరారు.

## చెత్త కుప్పలో శిశువు మృతదేహం

ఇల్లందకుంట మే 10 (ప్రజామంటలు): హుజురాబాద్ పట్టణంలోని బస్టాండ్ ఆవరణలోని మరుగు దొడ్ల వెనకాల చెత్త కుప్పలో ఆడ శిశువు మృతదేహం లభ్యం. కొద్ది సేపటి క్రితం జన్మించినట్లుగా అనుమానం. ప్రక్కనే దుకాణా సముదాయం ముందే పడేసి వెళ్ళారు. ఆడపిల్ల అని కన్న ప్రేగును తెంపుకుంటుందా అంటూ స్థానికులలో గుసగుసలు వినిపించాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# నిర్లక్ష్యానికి నిండు ప్రాణం బలి

### డోజర్ ట్రాక్టర్ పైనుండి పోవడంతో చత్తీస్ ఘడ్ కూలి మృతి

### గట్టు నర్సింగాపూర్ లో చోటు చేసుకున్న ఘటన

భీమదేవరపల్లి మే 10 (ప్రజామంటలు) : డోజర్ ట్రాక్టర్ నిర్లక్ష్యంగా నడిపి ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్న సంఘటన గట్ల నర్సింగాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ముల్కనూర్ పోలీసులు అందించిన సమాచారం మేరకు చత్తీస్ ఘడ్ రాష్ట్రం జగదల్పూర్ జిల్లా బస్తర్ మండలం కోడేనర్ గ్రామానికి చెందిన మండవి సోముడు (23), వరుసకు అన్న అయిన మండవి సాయబో ఇద్దరు కలిసి కూలి పని కోసం హైదరాబాదులోని బోడుప్పల్ కు చెందిన ఈరబోయిన జనార్ధన్ దగ్గర మే 1 నుండి తన బోర్వెల్ బండిపై వర్కర్ గా పనిచేయుచున్నారు. మే 5 న, గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పొన్న రవి వ్యవసాయ భూమిలో బోర్వెల్ వేస్తుండగా, అక్కడే బ్లాక్ పాలిథిన్ కవర్ కప్పుకొని మండవి సోముడు పడుకొని ఉన్నాడు. ఉదయం తన డోజర్ బండిపై దుమ్ము పడుతున్నదని, డోజర్ ట్రాక్టర్ ను నిర్లక్ష్యంగా నడపడంతో అక్కడే క్రింద పడుకున్న సోముడుపై నుండి డోజర్ ట్రాక్టర్ వెళ్లడంతో, అక్కడే ఉన్న నునావత్ నవీన్ గమనించి డోజర్ ట్రాక్టర్ వద్దకు వెళ్లి చూడగా సోముడు నోటి నుండి రక్తం రావడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న అతనిని మెరుగైన చికిత్స కోసం బోర్వెల్ బండిపై హైదరాబాదులోని అపెక్స్ హాస్పిటల్ కు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. అన్న మండవి సాయిబో ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు.



# ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం

### ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించాలి

### జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

జగిత్యాల జిల్లా ప్రతినిధి మే 10 (ప్రజాపంటలు): ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శుక్రవారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల దృష్ట్యా 04-నిజామాబాద్ పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని 020- కోరుట్ల, 021-జగిత్యాల, 02-పెద్దపల్లి (ఎస్సీ) పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని 022-ధర్మపురి సెగ్మెంట్ పరిధిలలో ప్రజా ప్రాతీ నిత్యం చట్టం 1951 సెక్షన్ 126 ప్రకారం 144 విధించబడుతుందని తెలిపారు. ఇట్టి కాలంలో నగదు,బహుమతులు, మద్యం పంపిణీ వంటి ఆసాంఘీక కార్యకలాపాలు నిర్వహించ కూడదని, ఓటర్లను ప్రేరణకు గురిచేయకూడదని తెలిపారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలులేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని,స్థానికేతరులు లాడ్జిలను ఖాళీ చేసి సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజీ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

### జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

జగిత్యాల మే 10 (ప్రజామంటలు): లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందిగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులు లోక్ సభ సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ గడువు శుక్రవారం ముగిసినందున పార్లమెంటు నియోజకవర్గం పోస్టల్ బ్యాలెట్ లను ఎక్స్ చెంజ్ చేసుకొని, మే 12 నాటికి ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి నుంచి జారీ చేసిన పోస్టల్ బ్యాలెట్, నమోదైన పోస్టల్ బ్యాలెట్ ఓట్ల వివరాల రిపోర్ట్ అందజేయాలని, పోస్టల్ ఓట్ల నమోదు సంబంధిత సమాచారం వివిధ రాజకీయ పక్షాలకు తెలియ జేయాలని, పోస్టల్ బ్యాలెట్ లను పార్లమెంటు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాల స్ట్రాంగ్ రూములకు కట్టుదిట్టంగా తరలించి భద్రపర్చాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుండి సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని, సైలెన్స్ పీరియడ్ లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు వార్త పత్రికలలో జారీ చేసే ప్రకటనలకు తప్పని సరిగా జిల్లా ఎం.సి.ఎం.సి. కమిటీ ఆమోదం తీసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసిన తరువాత ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, డబ్బు, మద్యం పంపిణీ కాకుండా చూడాలని, వాటిపై సీ విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని, ముఖ్యమైన కూడలీ లలో, ప్రజలు అధికంగా సంచరించే ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన వసతులు కల్పించాలని, పోలింగ్ బృందాలకు పోలింగ్ సామాగ్రి అందజేసి వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు మే 12 సాయంత్రం నాటికి చేరుకోవాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మహిళా, దివ్యాంగుల, మోడల్, యూత్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, మాక్ పోల్ అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదికను సమర్పించాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్, సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవీఎం యంత్రాలతో సన్నద్ధంగా ఉండాలని, ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ సమయంలో ఈవీఎం యంత్రాలు మరమ్మత్తుకు గురైతే వెంటనే రీప్లేస్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఉండాలని అన్నారు. పోలింగ్ కంటే ముందు ప్రతి ఓటర్ వద్ద తప్పనిసరిగా ఓటర్ సమాచార స్లిప్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోలింగ్ ముగిసిన తర్వాత సంబంధిత నివేదికలు తయారుచేసి పోలింగ్ సామాగ్రితో రిసెప్షన్ కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. పోలింగ్ అనంతరం రిసెప్షన్ కేంద్రాల నుంచి కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ వరకు ఈవీఎం యంత్రాల తరలింపు కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో ఈవిఎం యంత్రాలను భద్రపరిచి సీల్ చేయాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించిన నివేదికలను సకాలంలో సమర్థవంతంగా సమర్పించా లని, రిపోర్టింగ్ సమయంలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వవద్దని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, జగిత్యాల, కోరుట్ల ఆర్డీఓ లు మధుసూదన్, ఆనంద్ కుమార్, ఎన్నికల విభాగం తహశీల్దార్ సాదాబ్ ముఖీం, తదితరులు పాల్గొన్నారు.



